

## యుద్ధభూమిని వీడొద్దు.. హార్దిక్ మాటలు వింటే గూస్‌బంప్సే

టీమిండియా స్టైలిష్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా కెరీర్‌లో ఒక్క ఏడాదిలో ఊహించని మార్పు వచ్చింది. గతేడాది ఐపీఎల్ సమయంలో అతడ్ని బూ.. అంటూ ఎగతాళి చేశారు అభిమానులు. గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్‌కు మారడం, రోహిత్ శర్మను తీసేసి అతడికి సారథ్యం ఇవ్వడం చాలా మంది ఫ్యాన్స్‌కు రుచించలేదు. దీంతో పాండ్యాను ట్రోల్ చేశారు. అయితే అటు టీ20 వరల్డ్ కప్‌తో పాటు చాంపియన్స్ ట్రోఫీ విన్నింగ్ టీమ్‌లో కీలకపాత్ర పోషించి తిరిగి అందరి నుంచి ప్రశంసలు అందుకుంటున్నాడు హార్దిక్. ఈ నేపథ్యంలో యుద్ధభూమిని వీడొద్దంటూ అతడు తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.


# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

బుధవారం
హైదరాబాద్
19.03.2025

సంపుటి : 15 సంచిక: 190
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV


## మహా కుంభమేళా దేశ చరిత్రలో మైలురాయి

- మహా కుంభమేళా నుంచి ఐక్యత అనే అమృతం ఉద్భవించింది
- లోక్ సభలో ప్రధాని నరేంద్ర మోదీ కామెంట్స్



**చట్టం, న్యూఢిల్లీ:** 'ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన మహా కుంభమేళా నుంచి ఐక్యత అనే అమృతం ఉద్భవించింది. దేశంలోని ప్రతి ప్రాంతం నుంచి జనం ఈ కార్యక్రమానికి ఐక్యంగా తరలివచ్చారు' అని ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం లోక్‌సభలో పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మహా కుంభ్‌ను ప్రజలను ఐక్యపరిచిన కార్యక్రమంగా అభివర్ణించారు. మహా కుంభ్ జరిగిన తీరుపై ప్రధాని మోదీ లోక్‌సభలో తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మహా కుంభ్‌లో జాతీయ చైతన్యానికి గల భారీ రూపాన్ని మనం చూశామని అన్నారు. ప్రధాని తన ప్రసంగంలో ప్రతిపక్షాలను కూడా లక్ష్యంగా చేసుకున్నారు. మహా కుంభమేళాను విజయవంతంగా నిర్వహించడం ద్వారా మన సామర్థ్యాలపై కొంతమందికి ఉన్న సందేహాలకు తగిన సమాధానం లభించిందని మోదీ పేర్కొన్నారు. ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ గతంలో మహా కుంభమేళాపై గతంలో పలు ప్రశ్నలు లేవనెత్తారు. ప్రధానమంత్రి మోదీ మహా కుంభ్‌ను భారతదేశ చరిత్రలోని మైలురాయితో పోల్చారు. ఇటువంటివి రాబోయే తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. మహా కుంభ్ పై ప్రశ్నలు లేవనెత్తే వారికి విజయవంతమైన ఈ మహా కుంభ్ తగిన సమాధానం అని ప్రధాని మోదీ అన్నారు. మహా కుంభమేళాలో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరూ పాల్గొన్నారని అన్నారు. ఈ మహాకుంభమేళాలో ఐక్యత అనేది ఒక ముఖ్యమైన ఘట్టమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. కుంభమేళా కారణంగా యువత సంప్రదాయం, సంస్కృతిని అలవర్చుకుంటున్నారని అన్నారు.

# బీసీల లెక్క తేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం

- మొదటి విడతలో సర్వేలో పాల్గొనని వారి కోసం మరో చాన్స్ ఇచ్చాం
- ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా తెలంగాణను ఆదర్శంగా తీసుకోవాలి
- మండల్ కమిషన్ బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది
- కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం
- దీన్ని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి
- బీసీ సంఘాల నాయకుల భేటీలో సీఎం రేవంత్ రెడ్డి కామెంట్స్
- రాహుల్ గాంధీకి పది లక్షల మందితో కృతజ్ఞత సభ పెట్టాలని సూచన



**చట్టం , హైదరాబాద్:** ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులసర్వే నిర్వహించామని.. సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కులాల లెక్క తేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశామని వివరించారు. బీసీ సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. "దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన. ఈ కుల గణన సర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇందులో మేం భాగస్వాములవడం మాకు గర్వకారణం. దీనిని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి.. దీన్ని తప్పుపడితే నష్టపోయేది బీసీ సోదరులే. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నాం. జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదు... జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుంది. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది. కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం. లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది. పీసీసీ అధ్యక్షులుగా పని చేసిన వారిలో ఎక్కువ మంది బీసీలే" అని సీఎం రేవంత్ గుర్తు చేశారు.

**భారీ సభ పెట్టాలి..**

రాహుల్ గాంధీకి పది లక్షల మందితో పరేడ్ గ్రౌండ్‌లో కృతజ్ఞత సభ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలని అన్నారు. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి.. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుందని తెలిపారు. అందుకే రాష్ట్రంలో బీసీ కులగణన సర్వే నిర్వహించుకున్నామని చెప్పారు. అసెంబ్లీలో ఫిబ్రవరి 4వ తేదీకు ప్రత్యేక స్థానం ఉంది.. అందుకే ఫిబ్రవరి 4వ తేదీన సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నామని అన్నారు. పక్కా ప్రణాళికతో మంత్రి వర్గ ఉపసంఘం, అ తర్వాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్‌లో కుల గణన సర్వే పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు.

## కేసీఆర్ సార్.. అసెంబ్లీకి వెళ్లండి



- మా ముంపు గ్రామాల సమస్యలు పరిష్కరించండి
- లేకుంటే ఎర్రవల్లి ఫామ్ హౌస్ ముట్టడిస్తాం
- బీఆర్ఎస్ అధినేతకు మల్లన్నసాగర్ యువకుల లేఖ

**చట్టం , గజ్వేల్:** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం, గజ్వేల్ ఎమ్మెల్యే కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు మల్లన్నసాగర్ ముంపుగ్రామాల యువకులు కీలక అభ్యర్థన చేశారు. "కేసీఆర్ సారూ.. అసెంబ్లీకి వెళ్లండి.. మీరు సృష్టించిన సమస్యలకు మీరే పరిష్కరించాలి.. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని అభ్యర్థించాలి" అంటూ బహిరంగ లేఖ రాశారు. రిజిస్టర్ పోస్టు ద్వారా లెటర్ ను పంపించారు. గత ఏడాది డిసెంబర్ 16న లేఖ రాసినా కూడా దానిపై స్పందించలేదని, అసెంబ్లీలో మాట్లాడలేదని గుర్తుచేశారు. నిర్వాసిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూసి చేసిన పాపాలను కడుక్కోవాలని హితవు పలికారు. ముంపు గ్రామాల్లో ఎవరైనా చనిపోతే చివరికి అంతిమసంస్కారాలను జరుపుకోవడానికి స్మశాన వాటికలను కూడా కేటాయించలేదని, దీంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ లేఖపై స్పందించకుంటే, అసెంబ్లీలో నిర్వాసితుల సమస్యలపై ప్రస్తావించకుంటే ఎర్రవల్లి ఫామ్ హౌస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. మల్లన్నసాగర్ ముంపు గ్రామాలైన బ్రాహ్మణ బంజేరుపల్లి, రాంపూర్, లక్ష్మాపూర్, ఏటిగడ్డ కిష్టాపూర్, వేముల ఘాట్, పల్లెపహాడ్, ఎర్రవల్లి, సింగారం గ్రామాల యువకులు ఉమ్మడిగా కేసీఆర్ కు లేఖ రాశారు.

## భూమిపైకి సునీతా విలియమ్స్

**చట్టం, న్యూఢిల్లీ:** నాసా ఆస్ట్రోనాట్ సునీతా విలియమ్స్ తన క్రూ మెంబర్స్ బుచ్ విల్మర్, నిక్ హేగ్, అలెగ్జాండర్ గోర్బునోవ్‌లతో కలిసి స్పేస్ ఎక్స్ క్రూ డ్రాగన్‌లో భూమికి తిరుగు ప్రయాణమయ్యారు. ఈ రోజు ఉదయం 8.30 గంటలకు హ్యాచ్ మూసివేత పూర్తయి, 10.30కు అన్‌డాకింగ్ ప్రక్రియ మొదలైంది. అంతరిక్ష కేంద్రం నుంచి విడిపోయిన తర్వాత క్రూ డ్రాగన్ బుధవారం వేకువజామున 3.27 గంటలకు ఫ్లోరిడా తీరంలో ల్యాండ్ అవుతారు. 2024 జూన్ 5న ప్రయోగించిన బోయింగ్ స్టార్ లైనర్ నౌకలో 7 రోజుల మిషన్ కోసం వెళ్లిన సునీతా, విల్మోర్‌లు సాంకేతిక సమస్యల కారణంగా సుమారు 9 నెలల పాటు అంతరిక్ష కేంద్రంలోనే గడపాల్సి వచ్చింది. ఇంతకాలం సున్నా గురుత్వాకర్షణ శక్తిలో ఉండటం వల్ల శరీరం కండరాలు బలహీనపడటం వల్ల నడవలేకపోవడం, నాడీ సమస్యలు, కంటి చూపు లోపాలు ఇలాంటి ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి, భూ వాతావరణంలో అడుగుపెట్టిన తర్వాత ఇక్కడి గ్రావిటీకి వారి శరీరం అలవాటు పడే వరకూ, బలం పుంజుకుని సరైన స్థితికి వచ్చే వరకూ వారిని కొన్ని వారాలు లేదా నెలల పాటు రీహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచుతారు.




## పత్తా లేని ప్రత్యేక అధికారులు

- పేరుకుపోతున్న చెత్తాచెదారం
- దుర్వాసన వెదజల్లుతున్న వీధులు
- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శులు



**చట్టం, ఆదిలాబాద్:** సర్పంచులు పదవీకాలం ముగియడంతో ప్రతీ గ్రామానికి వివిధ శాఖ అధికారు లను ప్రత్యేక అధికారులుగా నియమించారు. అయితే వారు నియామకమైన నెలలు గడుస్తున్నా ఆ వైపు కనీసం ఒక్కసారి కూడా కన్నెత్తి చూడటం లేదు. దీంతో గ్రామాలు కంపు కొడుతున్నాయి. మురికి కాలువలు నిండాయని, వీధులు కంపు కొడుతున్నాయని చెప్పుకోవడానికి ఎవరూ కానరావడం లేదు. అయా మండలలో గ్రామాల్లో మురికి కాలువలు నిండి కంపుకొడుతున్నాయి. పంచాయతీ కార్యదర్శులు కన్నెత్తి చూడకుండా తమ గోడును వినిపించుకోవడం లేదని వాపోతున్నారు.

**అధ్వానంగా వీధులు**

వీధుల్లో మురుగు పేరుకుపోవడంతో రోగాలు పెరిగే అవకాశాలున్నాయి. అకాల వర్షాలు, ఈదురు గాలుల భీభత్సం వల్ల మురుగు కాలువలు నిండాయి. ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్, ఇచ్చోడ, బజార్ హత్నూర్, గుడిహత్నూర్, సిరికొండ, నేరడిగొండ, తాంసి, తలమడుగు, మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయితీ కార్యదర్శులు నామ మాత్రపు విధులు నిర్వహిస్తున్నారని పలువురు చెబుతున్నారు. నిత్యం వీధులు శుభ్రం చేయాల్సిన వారే కనీసం వీధుల వైపు కన్నెత్తి చూడటం లేదు. దీంతో రోడ్డుపై గడ్డి, పిచ్చి, మొక్కలు, చెత్త చెదారం, వీటిపై కన్నీటి చూడడం లేదు.

**గ్రామ పంచాయతీ**

మొక్కలు మొలవడంతోదోమలకు అవాసాలుగా మారాయి. దీంతో రోడ్డుపై నడిచినా కూడా దుర్గంధం కొడుతోంది. గతంలో మురుగు కాలువలు నిండితే స్థానిక సర్పంచ్కు చెబితే సిబ్బందిని పంపించి శుభ్రం చేయించేవారు. కాని ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు. గ్రామ పంచాయతి కార్యాలయం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల పాలన నాటి నుంచి ఇప్పటి వరకు నిధుల విడుదల కాలేదని పలువురు పంచాయితీ కార్యదర్శులు చెబుతున్నారు. తమ సొంత డబ్బులతో పనులు చేయిస్తున్నామం టున్నారు. కనీసం సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వాలన్న సొంత డబ్బుల నుంచి ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూమి అమ్మితే ఊకోం

- అసెంబ్లీని ముట్టడించిన బీజేవైఎం నాయకులు
- ఎక్కడికక్కడ అరెస్ట్ చేసి వ్యాన్ ఎక్కించిన పోలీసులు
- వ్యాన్ కు అడ్డుగా నిలబడిన బీజేఎల్పీనేత ఏలేటి
- బీజేవైఎం నేతలను విడుదల చేయాలని డిమాండ్
- మహేశ్వర్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు
- రెండు గంటలు వాహనంలో సిటీ మొత్తం తిప్పిన వైనం
- అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడంపై ఏలేటి ఫైర్
- ఆయనకు మద్దతుగా అసెంబ్లీ ప్రాంగణంలో బీజేపీ ఎమ్మెల్యేల నిరసన
- కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ఖండించిన బీజేపీ నాయకత్వం

**చట్టం , హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని అమ్మితే ఊరుకునేదే లేదని బీజేవైఎం నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్న నేపథ్యంలో భారీ బలగాలతో బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు బీజేవైఎం నాయకులను అడ్డుకొని అరెస్ట్ చేసి వ్యాన్ ఎక్కించి స్టేషన్ కు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆ వ్యాన్ ను అడ్డుకొని బీజేవైఎం నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ఆయనను కూడా పోలీసులు బలవంతంగా పోలీస్ వ్యాన్ ఎక్కించి నగరమంతా రెండు గంటలపాటు తిప్పారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో తనను వదిలిపెట్టాలని చెప్పినా.. పోలీసులు వినకుండా నగరం మొత్తం చక్కర్లు కొట్టించారు. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలందరూ అసెంబ్లీ ప్రాంగణంలో ప్రభుత్వ తీరు, పోలీసుల వైఖరిని నిరసిస్తూ ఆందోళన చేశారు. రెండు గంటల పాటు పోలీస్ వాహనంలో ఎందుకు తిప్పారో చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీకి వెళ్తున్న సమయంలో ఎలా అరెస్ట్ చేస్తారని ప్రశ్నించారు.

**తమ ఎమ్మెల్యేలను బెదరగొడుతున్నారని బీజేపీ ట్వీట్**

అసెంబ్లీ సాక్షిగా, తెలంగాణ రాష్ట్ర ప్రజలు చూస్తుండగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా వైఫల్యాలను ఎండగడుతున్న బీజేపీ ఎమ్మెల్యేలను



బెదరగొట్టే విఫలయత్నంలో భాగంగా అసెంబ్లీ సమావేశానికి వస్తున్న మహేశ్వర్ రెడ్డిని అసెంబ్లీకి రానివ్వకుండా నిర్బంధించి, పోలీసు వాహనంలో నగరం చుట్టూ చక్కర్లు తిప్పారని బీజేపీ 'ఎక్స్' వేదికగా రాసుకొచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసినందుకు ప్రజాప్రతినిధుల పరిస్థితి ఇలా ఉంటే ఇక కాంగ్రెస్ ప్రజాపాలనలో ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో తెలంగాణ సమాజం ఆలోచించాలని పేర్కొంది. ఇదేనా మీ రాహుల్ గాంధీ చెప్పిన మొహబ్బత్ కీ దుకాణ్? అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించింది. ప్రజల పక్షాన పోరాడుతూ, వారికిచ్చిన హామీలను నెరవేర్చాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతగానితనాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు బట్టబయలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఊపిరాడనివ్వకుండా చేస్తున్నారని పేర్కొంది. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనాన్ని బట్టబయలు చేస్తూ ఊపిరాడనివ్వకుండా చేస్తున్న బీజేపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రానివ్వకుంటే, వారికి మాట్లాడే సమయం ఇవ్వకుంటే తమ ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకత పోతుందని భావిస్తున్నట్లుగా ఉందని పేర్కొంది.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు



**చట్టం , హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిపై అట్రాసిటీ కేసు నమోదైంది. హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు ఆయనపై ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు ఎల్బీనగర్ పోలీసులు. క్రైమ్ నంబర్ 254/2025, ఎస్సీ/ఎస్టీ యాక్ట్ 1989 కింద కేసు నమోదు చేశారు. కాగా, ఈ వివాదం ప్రోటోకాల్ దగ్గర మొదలైంది. మార్చి 12న మన్సూరాబాద్ డివిజన్‌లో సుధీర్ రెడ్డి పలు డెవలప్‌మెంట్ వర్క్స్‌కు శంకుస్థాపన చేశారు.

**అడ్డుకోవడంతో..**

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులకు మన్సూరాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తిరిగి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే చేసిన అనంతరం అవే పనులకు మళ్లీ కార్పొరేటర్ శంకుస్థాపన చేయడంపై బీఆర్ఎస్ కార్యకర్తలు సీరియస్ అయ్యారు. ఆ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత అదే డివిజన్‌లో మరోచోట ఇలాగే శంకుస్థాపన చేసేందుకు ప్రయత్నించగా.. బీఆర్ఎస్ నేత జక్కిడి రఘువీర్ రెడ్డి నిరసన తెలిపారు. వాళ్లను అరెస్ట్ చేసిన పోలీసులు.. అబ్దుల్లాపూర్ మెట్ పీఎస్‌కు తరలించారు.

**కార్పొరేటర్ సీరియస్**

అరెస్ట్ టైమ్‌లో రఘువీర్‌తో పాటు పలువురు కార్యకర్తలకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వాళ్లను పరామర్శించేందుకు అబ్దుల్లాపూర్ మెట్ పోలీసు స్టేషన్ వచ్చారు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత మధుయాష్కీ గౌడ్‌పై సీరియస్ అయ్యారు. బీఆర్ఎస్ నేతల మీద దాడుల వెనుక ఆయనే ఉన్నారని ఆరోపించారు. బీజేపీ కార్పొరేటర్లు కొప్పుల నర్సింహా రెడ్డి, వంగ మధుసూధన్ నడుమ హనీమూన్ నడుస్తోందన్నారు. హస్తినాపురం కార్పొరేటర్‌తోనూ హనీమూన్ నడుస్తోందని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్‌ను కాంగ్రెస్ కార్పొరేటర్ సుజాత నాయక్ ఖండించారు. సుధీర్ రెడ్డి మీద అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎల్బీనగర్ పీఎస్‌లో కంప్లయింట్ చేశారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం బిచ్కుంద;**కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల సిర్ సముందర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం చేయడానికి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా విడుదలైన 5లక్షల రూపాయల సీసీ రోడ్డును గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర్ పటేల్ ప్రారంభించారు.ఈ కార్యక్రమం లో గంగాధర్ తో పాటు ప్రవీణ్ పటేల్, భూమప్ప పటేల్, విశాల్ పటేల్, మారుతి, గ్రామ పెద్దలు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ అయిపోయి ఆగిపోయిన ఆర్టీసీ బస్సు

- **వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ సంఘటన జరగడం సోచనీయం**
- **బస్సులపై ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ కరువు**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :**వికారాబాద్ జిల్లా కేంద్రంలో డిజిల్ లేక బస్సులు ఆగిపోయిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకోవడం సోంచనీయమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ నుండి పరిగి వెళ్లే రూట్ బస్సులలో కలెక్టర్ కార్యాలయ సమీపంలో బస్సులు డీజిల్ లేక ఆగిపోయాయని పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారుల వికారాబాద్ కేంద్రంలోనే ఉన్న కానీ బస్సులలో డీజిల్ అయిపోవడం విడ్డూరకరమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. డీజిల్ అయిపోవటముతో బస్సు డ్రైవర్ వేరే బస్సులో వెళ్లండి అని చెప్పడం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు. ఆర్టీసీ బస్సులు ఆర్టీసీ డిపో నుండి బయలుదేరేటప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకుండా ఈ విధంగా బయటికి బస్సులను పంపియడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులో కనీసం డీజిల్ కూడా చూసుకోకుండా బస్సులు నడిపిస్తున్నారంటే ఆర్టీసీ అధికారుల పనితీరు ఎలా ఉందో దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుందని ప్రయాణికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ సిబ్బందిపై సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఇలాంటి సంఘటనలు ఒప్పునారావృతం కాకుండా చూడాలని ప్రయాణికులు కోరారు.

## సహకార సంఘంలో మహజన సభ సమావేశం



**చట్టం మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చింతకుంటలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. సహకర సంఘం చైర్మన్ గుడిపల్లి గంగారెడ్డి అధ్యక్షతన పాలకవర్గ సభ్యులతో సమావేశం జరిగింది. ఇందులో అధ్యక్షులు మాట్లాడుతూ.. రైతులు సకాలంలో రుణాలు కట్టుకొని వడ్డీ రాయితీ పొందగలరని సూచించారు. కాల పరిమితి దాటితే అధిక వడ్డీ పడి రైతులు నష్టపోతారని సకాలంలో రుణాలు చెల్లించి అభివృద్ధి పాటుపడగలరని సూచించారు. రైతులు వివిధ అంశాలపై తీర్మానాలు చేయడం జరిగింది. రైతు రుణాలు రెండు లక్షల వరకు వెంటనే ఇవ్వాలి రైతు భరోసా సకాలంలో చెల్లించాలి ఖరిప్ పంట రైతు భరోసా కూడా రైతులకు అందించాలని పండిన పంటకు గిట్టుబాటు ధరతో పాటు రూ.500 రూపాయలు బోనస్ ఇచ్చే అంశాన్ని వెంటనే రైతులకు తెలియజేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సెక్రెటరీ ఎండీ ఆరిఫ్, క్లరక్ నర్సారెడ్డి, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన మహర్ సంఘం జిల్లా అధ్యక్షుడు



**చట్టం బోథ్ :** ఆదిలాబాద్ జిల్లాకు నూతనంగా వచ్చిన ఎస్పీని మంగళవారం మహర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కాంబ్లే భీంరావ్ మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. తనను సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మెంబర్ కామ్లే భీంరావ్ మహర్, సంఘం మహిళా అధ్యక్షురాలు సవిత బాయి,లక్ష్మణ్ రావు సోషల్ వర్కర్స్ రామరావు పటేల్,మహర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ సావ్లే సమాజ్ కార్యకర్త జితేందర్ పవర్,బోధ మహా సంఘం ఉపాధ్యక్షులు బీంరావ్ రౌత్, జనరల్ సెక్రెటరీ మనోహర్ దుండె, సోషల్ వర్కర్ మాధవ పాటిల్, సోషల్ వర్కర్ దయానంద్, నర్వడె గోవిందరావు పాల్గొన్నారు.

## ధర్నాలో పాల్గొన్న లింగంపేట్ అంగన్వాడీ టీచర్లు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** తమ న్యాయమైన డిమాండ్ లను సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా అంగన్వాడీ టీచర్లు సిఐటీయు ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టారు. లింగంపేట్ మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు మండల నాయకురాలు హసిన భేగం ఆధ్వర్యంలో మహా ధర్నాకు కామారెడ్డి తరలి వెళ్లారు. మహా ధర్నాకు మండలంలోని వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## MR కాలనీ సిండికేట్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** కామారెడ్డి పట్టణం లోని 20 వార్డు లోని ఎంఆర్ కాలనీ సిండికేట్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది సిండికేట్ అధ్యక్షులు మహమ్మద్ సలీం, సెక్రటరీ నరేందర్ లు మాట్లాడుతూ హిందూ ముస్లిం ఎప్పుడు కలిసి ఉండాలని సిండికేట్ కోరుకుంటుందని వారు తెలిపారు రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు అందరూ ఉపవాసం ఉంటారని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ మహమ్మద్ సలీం, సిండికేట్ సభ్యులు పిచ్చేశ్వర రావు, నారాయణ , మున్నా, మోయోద్దీన్ శంకర్ సిండికేట్ సభ్యులు , వార్డు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## బిచ్కుంద గ్రామపంచాయతీ తై బజార్ వేలంపాట




**చట్టం బిచ్కుంద ;** కామారెడ్డి జిల్లాజుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా బిచ్కుంద తైబజార్ వేలంపాట మంగళవారం నాడు గ్రామపంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దల సమక్షంలో ఈ వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో మొత్తం ఐదుగురు సభ్యులు రెండు లక్షలు డిపాజిట్ చేసి పాల్గొనగా ఖాజామియా మరియు గాండ్ల శివ పోటీపడి నువ్వా నేనా అన్నట్టుగా కొనసాగింది. చివరకు ఖాజామీయా పద్దెనిమిది లక్షల 70 వేలకు వేలం పాట పాడి దక్కించుకున్నారు. ఖాజామీయను గ్రామ సెక్రెటరీ,సిబ్బంది, గ్రామ పెద్దలు శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిల్ సెట్ కార్, నౌష నాయక్, యోగేష్, బొగడ మీద సాయిలు, గాండ్ల అశోక్, గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# పది పరీక్షలకు పకడ్బంది ఏర్పాట్లు చేయండి

- **జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** పదవ తరగతి పరిక్షలకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలనీ వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ అన్నారు. ఆయన మంగళవారము క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, 10వ తరగతి పరీక్షా కేంద్రాలచీఫ్ సూపర్డెంట్ లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ ,పోలీస్ స్టేషన్ కస్టోడియన్ లకు వీడియో కాన్ఫరెన్సు ద్వార సూచనలు చేశారు. ఈ సంవత్సరం జిల్లా నుండి బాలురు 6450 మరియు బాలికలు 6453 మొత్తం 12903 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారని, ఈ పరీక్షల నిర్వహణ జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని అన్నారు.ఇట్టి కేంద్రాల నిర్వహణ మరియు పరిశీలన కొరకు 20 మంది ఎమ్మార్వోలు, 20 మంది ఎంపీడీవోలు, 20 మంది ఎంఈఓ లు, 69 మంది చీఫ్ సూపర్డెంట్, 69 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 8 మంది పోలీస్ స్టేషన్ కస్టోడియన్స్, 13 మంది రూట్ ఆఫీసర్స్, 69 మంది సెట్టింగ్స్ స్క్వాట్స్, 10 మంది ఫ్లైయింగ్ స్పాట్స్, 732 మంది ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్ష రోజు కంటే ముందే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే తెలుసుకొని ఉండాలని,ప్రతిరోజు విద్యార్థులు పరీక్ష కేంద్రంకి ఉదయం ఒక గంట ముందుగానే చేరుకోవాలని తెలిపారు.పరీక్ష ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. కావున ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు ఐదు నిమిషాలు సమయం ఇవ్వబడుతుంది అనగా 9:35 వరకు విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారు. ఆ తరువాత వచ్చిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం ఉండదన్నారు. పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశించి ఏ వ్యక్తి దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలు లేదన్నారు. ఏఎన్ఎంల దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలులేదు. పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశించి వ్యక్తులు అనగా పరీక్ష కేంద్రం సిబ్బంది మరియు స్క్వాడ్స్ తప్ప వేరే ఎవరు ప్రవేశించరాదని ,ప్రతి విద్యార్థిని తప్పకుండా క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత ఎలాంటి మెటీరియల్స్ లేదని నిర్ధారించుకొని కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు.ముఖ్యంగా బాలురకు మరియు బాలికలకు ప్రత్యేకంగా తనిఖీ చేసే ఉపాధ్యాయులను టీములుగా ఏర్పాటు చేయాలి. నిర్ధారిత సమయానికి కంటే ముందే సిబ్బంది పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ప్రశ్నాపత్రాన్ని నిర్దేశించిన సమయానికి స్వయంగా సిఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రతి రూమ్కు తీసుకొని వెళ్లాలి. పరీక్షకు హాజరు కానటువంటి విద్యార్థుల ప్రశ్నాపత్రాలను వెంటనే తీసుకొని వాటిని భద్రంగా దాచి ఉంచాలన్నారు. ఇతరులను ఎవ్వడిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించరాదని అన్నారు. కాంపౌండ్ వాల్ సరిగా లేని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని అదనంగా నియమించుకోవాలి. సిఎస్ మరియు డి వో లు ఇన్విజిలేటర్స్ కు పరీక్ష రోజుకు ముందు రోజు కచ్చితంగా సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన, ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వాలి.ప్రతి పరీక్ష కేంద్రం లో కచ్చితంగా మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ,లైటింగ్, ఫ్యాన్స్ ఉండేవిధంగా పరీక్ష కంటే ముందు రోజే ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.పరీక్షలు ప్రారంభమైన తేదీ 21.03.2025 నుండి పరీక్షలు ముగిసే వరకు 03.04.2025 పదవ తరగతి పరీక్షలకు నియమించబడిన సిబ్బంది ఎవరు కూడా ఎలాంటి సెలవులు వాడుకోకూడదన్నారు పరీక్ష కేంద్రంలోనికి మధ్యాహ్న భోజన కార్మికులు గాని ఒకే కాంపౌండ్లు ఉన్నటువంటి ఇతర పాఠశాలల విద్యార్థులు గాని సిబ్బంది గాని పరీక్ష ప్రారంభం నుండి పరీక్ష ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడరుసూచనలను కచ్చితంగా పాటించాలి ఏ విధమైన పొరపాటు జరిగిన కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, స్తానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎంఈఓ లు, టీఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ సిట్టింగ్ స్క్వాడ్లు తదితరులు పాల్గొన్నారు.10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగినది ఇట్టి కంట్రోల్ రూమ్ యొక్క ఫోన్ నెంబర్ 08416 235245 కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోగలరు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృందం

- **త్రాగునీటి సమస్య పరిష్కరానికి కృషి చేయండి**




**చట్టం బోథ్ :** బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని, ఈ ప్రాంతాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని, ఉపాధి హామీ పని దినాలు పెంచాలని కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల బృందం ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని కోరింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మిషన్ భగీరథ నీటి సరఫరా పెంచాలని ప్రస్తుతం వస్తున్న నీరు మానవ అవసరాలకు, పెంపుడు జంతువులకు సరిపోవటం లేదని, గ్రామాలకు దగ్గర అందుబాటులో ఉన్న రైతుల పొలాలలో నుంచి నీటిని గ్రామ ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది పర్వత ప్రాంతాల్లో నీటి నిల్వలు పెంచడానికి చెక్ డాంలను కుంటలను ఏర్పాటు చేయాలని అన్ని అనుమతులు వచ్చే విధంగా పంచాయతీరాజ్ ఫారెస్ట్ రెవెన్యూ అధికారులను ఆదేశించాలని, కేంద్ర ప్రభుత్వం నుంచి కంపానిధులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్పందిస్తూ అక్కడే ఉన్న మిషన్ భగీరథ అధికారులను, మండల ఎంపీడీవో లను తక్షణమే గ్రామాల్లోకి వెళ్లి ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చే విధంగా చర్యలు తీసుకోవాలని వాటికి సంబంధించిన నివేదికలు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ని కలిసిన వారిలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి, ఇచ్చోడా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమురం సత్యవతి కోటేశ్వర్, అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ పిఎసిఎస్ డైరెక్టర్ గొర్ల రాజు యాదవ్, షేక్ అబుద్, జ్యోతిరాం తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అసెంబ్లీలో ప్రవేశపెట్టడం పట్ల హర్ష్యం వ్యక్తం




**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడపట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల మరియు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్ ఉన్న దాన్ని 42 శాతం పెంచడం జరిగిందని అన్నారు.. అలాగే కేంద్రం కూడా బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపలనీ కోరారు.అలాగే దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ సాగర వెంకటస్వామి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,నాయకులు కూరగాయల కొమురయ్య,బింగి మహేష్, ఇప్పపులా అజయ్ అన్నారం శ్రీనివాస్, పుల్క రాజు ,నాగుల రాము, వస్తాది కృష్ణ, కోలకాని రాజు ,కొక్కుల రాజు తదితరులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది



- **వకుళాభరణం శ్రీనివాస్**

**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :**బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రుల మరియు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 22 శాతం రిజర్వేషన్ ఉన్న దాన్ని 42 శాతం పెంచడం జరిగిందని అన్నారు.. అలాగే కేంద్రం కూడా బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలుపలనీ కోరారు. అలాగే దీనికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కు , ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు , మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్, మాజీ సర్పంచులు సోమినేని కర్ణాకర్ , పిట్టల వెంకటేష్,OBC cell అధ్యక్షులు వంగపల్లి మల్లేశం , గ్రామ శాఖ అధ్యక్షులు మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాం,రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, రూరల్ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు నేదురి రమేష్, ఎర్ర నాయక్ , గ్రామ శాఖ అధ్యక్షులు జగిరి సురేష్ ,రాధ కృష్ణ , గుడిసె శంకర్, సల్ల సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజా గౌడ్ రోమాల భక్కయ్య ,రాజా నాయక్ మేడుదుల పర్శరం , నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పక్కదోవ పడుతున్న విద్యార్థులు

- **చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికార గణం**



**చట్టం రామాయంపేట ప్రతినిధి :** స్కూలు విద్యార్థులను పక్కతో పట్టిస్తున్న ప్రైవేట్ యాజమాన్యాల విద్యార్థులకు ఎటువంటి అక్కరకు రాని బోధన లో లేని వారి అనగా యాజమాన్యానికి విద్యార్థులతో పబ్లిక్ పబ్లిసిటీ రావడం కొరకు ఎక్కడెక్కడో లేనిపోని వింత పోగడాలకు పోయి అక్కడకు రాని సెలబ్రేషన్స్ చేస్తూ విద్యార్థుల మీద అదనపు భారం మోపుతున్నారు. ఎలాగో ప్రైవేట్ విద్యార్థులు కనుక ఆ భారం మోయక తప్పదు. మరియు నామోషిగా ఉంటుందని తల్లిదండ్రులకు యాజమాన్యాలు చెప్పడం ఒక ఉపాయం. పిల్లలు దానికి కేరింతలు కొట్టడం దానితో వారి యొక్క చదువు దారి తప్పే విషయం, తెలియక యాజమాన్యం చేసే మోసాలను పసిగట్టలేక వారి యొక్క పబ్బం గడుపుకుంటున్నారు. దానితో కొంచెం వెనుకబాటు విద్యార్థి యొక్క తల్లిదండ్రులు నా కొడుకుకు,/కూతుర్ని అందరిలాగా చదువు కోవాలని వారు ఎన్నో కలలుగని వారి యొక్క అభీష్టాం మేరకు చదవాలని వారు ఎన్ని ఫీజులైనా భరించడానికి సిద్ధంగా ఉంటారు. కానీ యాజమాన్యాలు దారితప్పిచ్చే మార్గాలను అనవసర విషయాలను పనికిరాని పండగలను చేయడం ఎంతవరకు సమంజసం అని విద్యాసంఘాలు గుగ్గోలు పెట్టగా వారిని యాజమాన్యం పిలిచి ఎంతో కొంత ముట్టజెప్పి వారిని శాంతింప చేస్తారు. అదేవిధంగా పలువురిని పలు సంఘాలను అదే పద్ధతులు పాటిస్తూ గుట్టు చప్పుడు కాకుండా పని కానిస్తారు దానికి డీజేలు సౌండ్ వాయిద్యాలు స్పెషల్ కచేరీలు చేయించి, చేయిస్తూ పాఠశాల యొక్క మంచి చెడులు చూసుకునే డి ఈ ఓ స్పెషల్ అతిధులుగా పిలిచి వారిని మెప్పించి ఒప్పించి వారిని ఆమ్య అమ్యాల లతో మెప్పించి వారిని మేనేజ్ చేసే విధానం చట్టవిరుద్ధమైనతమైన ఓ పూటకుల్లా అధికారి చేసుకునే చట్ట విరుద్ధ విధానం ఎందుకనగా ఆయన అధికారిక కనుక. ఇటువంటి అధికారులు ఉన్నంతసేపు ఇటువంటి పగటి వేషాలు, పనికిరాని వేషాలు తప్పదు.

## ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ బతుకుల్లో వెలుగులు..!

- **అసెంబ్లీ ప్రకటనతో దీక్ష విరమింపు.**
- **ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు అబ్రహం మాదిగ.**



**చట్టం జహీరాబాద్:** జహీరాబాద్ తహసీల్దార కార్యాలయం ముందు కోహీర్ మండల అధ్యక్షులు రవికుమార్, ఉల్లాస్ మాదిగల ఆధ్వర్యంలో దీక్షకు మ్యాతరి ప్రసాద్ కుమార్, అదేవిధంగా బండి మోహన్ లు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించడం జరిగింది.అనంతరం దీక్ష ఉద్దేశించి అబ్రహం మాదిగ ఎమ్మెఎస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ లేకుండా ఉద్యోగాలు భర్తీ జరిగితే మాదిగలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు.ఎస్సీ రిజర్వుడు కేటగిరిలోని ఉద్యోగాలన్ని ఏకపక్షంగా మాలలకే చెందే అవకాశం ఉందని అన్నారు.ముప్పై ఏళ్ల పోరాటంలో ఉన్న న్యాయాన్ని సుప్రీం కోర్టు గుర్తించి తీర్పుచెప్పిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం మాదిగలకు తగినన్యాయం చేసేవిధంగా ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.ముప్పై ఏళ్లుగా శాంతియుతంగా నడుస్తున్న పోరాటం ఒక్క ఎమ్మార్పీఎస్ మాత్రమే అని ప్రస్తుతం ఈ పోరాటం విజయానికి చేరువైందని అన్నారు.మందకృష్ణ మాదిగ లేకుంటే ఎస్సీ వర్గీకరణ ఉద్యమం లేదని పేర్కొన్నారు.త్వరలోనే జరగబోయే మంత్రివర్గ విస్తరణ లో మాదిలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము.ఇట్టి కార్యక్రమంలో పద్మారావు ఎమ్మెఎస్పీ జిల్లా సహాయ కార్యదర్శి, రాయికోటి నర్సింములు మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు, కర్నె రాజు,దయానంద్, పవన్ కుమార్, మద్రిరాజు,ధనరాజ్,రాజు ,ప్రేమరాజ్, సుకుమార్, కిట్టు, శ్రీనివాస్, సురేష్,పక్షిరాజు మాదిగ లు పాల్గొన్నారు.

## హెగ్డేవార్ జన్మస్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర సంఘటన మంత్రి





**రెంజల్ చట్టం;**ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెగ్డేవార్ జన్మించిన రెంజల్ మండలంలోని కందకుర్తిలో బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి చంద్రశేఖర్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న స్మృతి వనం పనులను పరిశీలించారు. అలాగే కేశవ స్మృతి మందిరం, స్కందాలయం రామ మందిరం సందర్శించారు. రామమందిరం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెగ్డేవార్ స్మృతి వనాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దాలన్నారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు హెగ్డేవార్ కందకుర్తికి చెందిన వ్యక్తి కావడం ఇక్కడి ప్రజలు చేసుకొన్న అదృష్టం అని అన్నారు. హెగ్డేవార్ స్ఫూర్తి తో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలని, ఆర్ఎస్ఎస్ ను మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయనను రెంజల్ బిజెపి శాఖఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఆయన వెంట సైదా రెడ్డి,బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, బస్వ లక్ష్మి నర్సయ్య, మండల అధ్యక్షుడు గోపికృష్ణ, సంతోష్, ఈర్ల రాజు, ప్రసాద్, రంజిత్, దేవోల్ల గోవింద్ ఉన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
బుధవారం
19.03.2025
3


# జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి

- **అధికారులకు జిల్లా కలెక్టర్ అభినవ్ అభిలాష వెల్లడి**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వేసవిలో త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఇందిరమ్మ ఇళ్లు, ఉపాధి హామీ కూలీలకు ఉపాధి కల్పన, తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని గ్రామీణ,పట్టణ ప్రాంత ప్రజలకు త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్రాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు షెడ్యూల్ ప్రకారం ట్యాంకర్ల ద్వారా ప్రతి రోజూ త్రాగు నీటిని అందించాలన్నారు. బస్టాండులు , ప్రధాన కూడళ్లు, జనసంచారం అధికంగా ఉన్న ప్రదేశాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని, త్రాగు నీటి సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. పశువులకు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన చోట చేతి పంపులు, బోరు బావులకు మరమ్మత్తులు చేయాలన్నారు. త్రాగు నీటి వృదాను అరికట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట త్రాగు నీటి పైపులకు మరమ్మత్తులు చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపును వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందుతాయనే భరోసా ప్రజల్లో కల్పించాలన్నారు. ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగివున్న ప్రతి ఒక్కరికీ ఉపాధిని కల్పించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నందున, ఉపాధి హామీ పనులు జరిగే ప్రదేశాలలో టెంట్లను ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ పొట్లాలు సరిపడినన్ని ఉపాధి హామీ ప్రదేశాలలో అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన చోట ఈజీఎస్ నిధుల ద్వారా మరుగుదొడ్ల నిర్మాణాలను చేపట్టాలని తెలిపారు. అనంతరం పలు రెవెన్యూ అంశాలపై కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా మండలాల పరిధిలోని ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్న ఆదాయ, కుల, నివాస, తదితర పౌరసేవల ధ్రువీకరణ పత్రాల జారీ ప్రక్రియ వెంట వెంటనే పూర్తిచేయాలన్నారు. మండలాల వారిగా పెండింగ్ లో ఉన్న పలు పౌరసేవల ధ్రువీకరణ పత్రాల వివరాలను తహసిల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు వచ్చిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, జెడ్పి సిఈఓ గోవింద్,అన్ని మండలాల తహసిల్దార్ లు, ఎంపిడిఓ లు, ఎంపిఓ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు,పంపిణీ



**చట్టం శంకరపట్నం:** శంకరపట్నం మండలం కేశవపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల(కేజీబీవీస్) పదవ తరగతి చదువుతున్నా విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు,విద్యార్థులకు ఉపయోగపడే పలు వస్తువులు మానకొండూర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ షారుఖ్, ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా,టీపీసీసీ సభ్యులు మాజీ జడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై విద్యార్థులకు ప్యాడులు,పెన్నులు, పెన్సిల్, అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చదువుతోనే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని విద్యతో పాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని 10వ తరగతితోనే భవిష్యత్ కు తొలిమెట్టని అన్నారు.అదే విధంగా పదవ తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శంకరపట్నం మండల కాంగ్రెస్ అధ్యక్షులు గోపగోని బస్వయ్య గౌడ్ నాయకులు తిరుపతి,హిసమోద్దీన్,సదానందం,అజయ్,ప్రశాంత్,అభిద్,ఆరిఫ్,రాజు, అయాన్,వీరయ్య,తదితరులు. పాల్గొన్నారు.

# టియుజేఏసి మానకొండూరు నియోజకవర్గం ఇన్చార్జిగా బుర్ల మొగిలి



**చటం శంకరపట్నం :** తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జిగా బుర్ల మొగిలిని నియమిస్తున్నట్లు, రాష్ట్ర తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ సుల్తాన్ యాదగిరి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభు రాంరెడ్డి రాష్ట్ర వైస్ చైర్మన్ బొగే పద్మ లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.బూర్ల మొగిలి శంకరపట్నం మండల పరిధిలోని వంకాయ గూడెం గ్రామానికి చెందిన మొగిలి తెలంగాణ ఉద్యమంలో అంచలంచలుగా ఎదిగాడని వారు తెలిపారు. తనపై నమ్మకంతో తనను నియమించిన రాష్ట్ర జిల్లా నాయకులకు బూర్ల మొగిలి మంగళవారం కృతజ్ఞతలు తెలిపారు.

# మార్కెట్ యార్డ్ ను సందర్శించిన అగ్రికల్చర్ టెక్నికల్ ఆఫీసర్..



**చట్టం మద్నూర్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయానికి మంగళవారం అగ్రికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీకాంత్ సందర్శించినారు. ఈ మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ ఉత్పత్తుల గురించి పత్తి ఉత్పత్తి మార్కెటింగ్ చేయు విధానం గురించి వ్యవసాయ మార్కెట్ అధికారులతో అడిగి తెలుసుకున్నారు. అలాగే వ్యవసాయ అధికారులు సొసైటీ అధికారులు తో సమావేశమై మద్నూర్ మండలంలో ఏఏ పంటలు అధికంగా పండిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ ఉత్పత్తి అధికంగా పండే పంట సన్న్లవర్ ,సోయాబీన్ పంటలు ఎలా పండిస్తున్నారని ప్రతి సంవత్సరం ఆయిల్ ఉత్పత్తి చేసే పంటలు పెరుగుతుందా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే మద్నూర్ లో ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించినారు. వారి వెంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ సౌజన్య రమేష్, జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారి రమ్య, వ్యవసాయ మార్కెటింగ్ ప్రత్యేక కార్యదర్శి శ్రీకాంత్ సూపర్వైజర్ సత్యం, రామ్ చందర్ తదితరులు ఉన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం



**చట్టం: శంకరపట్నం :** ఎస్సీ వర్గీకరణ బిల్లు శాసనసభలో ఆమోదించిన సందర్భంగా శంకరపట్నం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలభిషేకం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామగిరి భూమయ్య,బొజ్జ రవి, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు ఆరెపల్లి తిరుపతి ,ఎంఎస్పి మండల అధ్యక్షుడు కలకోట సమ్మయ్య, ఎమ్మార్పీఎస్ మండల సహాయక కార్యదర్శి ఆడప్ శంకర్, ఆడపు భూమయ్య, ఆడెపూ శ్రీనివాస్ ఆడెపు బిక్షపతి, నాత్రి సమ్మయ్య,, ఇమ్మడి చక్రపాణి. ఆడెపు సుధాకర్ సముద్రాల రాజమల్లు ఆడపు సంపత్ , ఆడెపు రవి, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు



**చట్టం జుక్కల్;** తెలంగాణ అసెంబ్లీ లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వారి ఛాంబర్ లో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం , తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ , మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు..

# ముందు రైతులపై దృష్టిఉంచు ఆ రైతులే నిన్ను కాపాడతారు

- **బిజెపి మండల అధ్యక్షులు సత్యనారాయణ చురక**



**చట్టం ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు కుల చారి దినేష్ కుమార్ ని చూపే స్థాయి నీకు లేదని ఎమ్మెల్యే భూపతిరెడ్డిని హెచ్చరించారు. రైతులు కష్టాలతో బాధపడుతుంటే వేసిన పంట వేసినట్టే చేతికి రాకుండా ఎండిపోతుంటే చూస్తూ కాలయాపన చేయడం సరైనది కాదని సత్యనారాయణ హితవు పలికారు. ఏ పార్టీని నమ్మినా రైతులను మోసం చేసే పార్టీలే తప్ప వేరే లేవని ఆయన హాసహనం వ్యక్తం చేశారు. ఎదురు చూస్తున్న రైతే మోసపోతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్ ప్రతి మండలంలో ప్రతి గ్రామానికి వెళ్లి వారి యొక్క కన్నీటి బాగా తెలుసుకొని జిల్లా కలెక్టర్కు దృష్టికి తీసుకొని వెళ్లగా తక్షణమే స్పందించి కలెక్టర్ వారికి తగిన సహాయాన్ని అందిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో సిసి రోడ్లు మేము వేసిన శిలా పలకాలను తీసివేసి కొత్తగా ఏర్పాటు చేసి ఈ మా ప్రభుత్వము చేస్తుందని చెప్పుకోవడం సిగ్గుచేటు అని సత్యనారాయణ అద్దెవ చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులను మీరు వాడుకొని మీ పేరు చెప్పుకోవడం సిగ్గుమాలిన బతకని ఆయన మరోసారి గుర్తు చేశారు. మీ అనుచరులు గుండాగిరి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. మీ పార్టీ కార్యకర్తలను అదుపులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. ప్రజల్లోకి వెళ్తే ప్రజలే బుద్ధి చెప్తారని టిఆర్ఎస్ కు పట్టి గతే మీకు కూడా పడుతుందని రైతులు ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం బిజెపి రూరల్ ఇంచార్జ్ వాసు మాట్లాడుతూ.. దినేష్ ను అనే స్థాయి మీ కార్యకర్తలకు లేదని ఆయన మరోసారి గుర్తు చేశారు. ఇకనైనా ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని వాసు ఉన్నారు. అనంతరం గన్నారం మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. దినేష్ అన్న అనే స్థాయి ఎవరికి లేదని అన్నారు. నీ స్థాయి డబ్బుల మట్టుకే కానీ ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని మోహన్ రెడ్డి అన్నారు. ప్రజలు ఇప్పుడు ఎవరు వైపు ఉన్నారో ప్రజలకు తెలుసని ఆయన అన్నారు. ఇకనైనా ప్రజలకు మేలు చేసే పనులు చేయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యకర్తలు శ్రీనివాస్, మండే అశోక్, వెల్డర్ రాజు, భాస్కర్, అరుణ్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తే లాఠీ చార్జ్ చేస్తారా



**చట్టం నవీపేట్ :** జిల్లా కలెక్టర్ కు అంగన్వాడీలు మంగళవారం రెండవ రోజు వినతి పత్రాన్ని ఇవ్వడానికి వెళ్తే వారిపై అక్రమంగా లాఠీ చార్జ్ చేస్తార అని నవీపేట్ మండల కేంద్ర ప్రజా సంఘ నాయకులు పత్రిక ప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడిశ్రీనివాస్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ కి అంగన్వాడీలు తమ యొక్క డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ఇవ్వడానికి వెళ్తే అక్రమంగా లాఠి చార్జ్ చేసి ఠాణకు తరలించడం ఎంతవరకు సమంజసం అని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని ప్రశ్నించారు.

**----ఏడవ గ్యారంటీ అంటే ఇదేనా..!!**

ఎన్నికల సమయంలో స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ జిల్లాకు ఎన్నికల పర్యటనలో వచ్చినప్పుడు నీలకంఠేశ్వరుడు స్వామి మీద ఒట్టేసి ఏడవ గ్యారంటీ కింద ప్రజాస్వామ్యం ఉంటుందని చెప్పి ఇప్పుడు శ్రామిక మహిళల పైన ఉక్కుపాదం ఎందుకని ఏడవ ప్రజాస్వామ్యం అంటే ఇదేనా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అక్రమంగా అరెస్టు చేసి ఠాణనాకు తరలించిన సిఐటియు నాయకులను వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ప్రజాసంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాంగాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నవీపేట్ మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు, తెలంగాణ రైతు సంఘం మండల సలహాదారులు జి. కిషన్, సహాయ కార్యదర్శి మంత్రి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



**చట్టం కోరుట్ల ప్రతినిధి :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని పిఎం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల కల్లూరు రోడ్ కోరుట్లలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పోటీ ప్రపంచంలో విద్యార్థులను ఆకర్శించడానికి పాఠశాల ఉపాధ్యాయుల బృందం చేస్తున్న కృషిని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అంజమ్మ ప్రశంసించారు. జిల్లా విద్యాధికారి కే రాము పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాల చిత్రమాలిక ఆవిష్కరించారు. పదవ తరగతి విద్యార్థులతో ఛాయాచిత్రందిగి, 100 శాతం ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, మండల విద్యాధికారి గంగుల నరేషం,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని వారు అభినందించారు. విద్యాసంవత్సరంలో ప్రతి రోజు నూతనంగా నిర్వహించడం, ప్రతి పోటీని ఛాలెంజ్ గా తీసుకోవడం క్రమశిక్షణతో విద్యార్థులు మెలగడం వల్ల ఉపాధ్యాయ సిబ్బంది కృషి మూలంగా వార్షికోత్సవం విజయవంతంగా చేసుకోగలిగామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ కృష్ణమోహన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పత్రిక విలేకరులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం



**చట్టం న్యూస్ జహీరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీ ఉద్యమాలకు పుట్టినిగడ్డ. జహీరాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న బిఆర్ఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది .ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన కార్యక్రమాలు రద్దు చేసే సర్క్యులర్ ప్రతిపాదన ను వెంటనే రద్దు చేయాలి. టిఆర్ఎస్వి నాయకులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ రాకేష్, అదేవిధంగా టిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు ఓంకార్, నాయకులు అశోక్ రెడ్డి, పరుశురాం లు మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నా టిఆర్ఎస్వి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని సామాజిక ప్రజా ఉద్యమాలకు వేదికైనటువంటి ఓయు లో నిరసన కార్యక్రమాలు రద్దుకు సర్క్యులర్ జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యత్వ చర్య అని మండిపడ్డారు.విపక్షంలో ఉన్నపుడు ఇదే ముఖ్యమంత్రి అయినా రేవంత్ రెడ్డి దొడ్డి దారిన ఉస్మానియా యూనివర్సిటీలో నిరసన కార్యక్రమాలు చేయిస్తు గానీ ప్రజాస్వామ్య పద్దతిలో విద్యార్థులు నిరుద్యోగ , విద్య , వైద్యం , నీళ్లు , నిధులు నియామకాల కోసం మరియు ప్రభుత్వ తీరును ఎండగట్టి ప్రజా సమస్యల పై ప్రశ్నిస్తే విద్యార్థి లోకం నేడు నక్సలైట్లు గా అభివర్ణిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టిఆర్ఎస్వి అద్వర్యంలో విద్యార్థుల పక్షాన పోరాడి మరిత పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# బీడీ కార్మికులకు బీడీలు చుట్టే పోటీ



**చట్టం ధర్పల్లి;** ధర్పల్లి మండల కేంద్రంలోని బీడీ కార్మికులకు ,షహీద్ భగత్ సింగ్ 94వ వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా, మంగళవారం బీడీ కార్మికులకు అత్యంత వేగంగా బీడీలు చుట్టే పోటీలను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కార్యదర్శి వీ .బాలయ్య ,ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పద్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పది నిమిషాల్లో ఎవరు ఎక్కువ బీడీలు చుడితే వారు గెలుపొందినట్టు అని తెలిపారు. పనిలో పోటీ తత్వం ఉంటే ఉత్తమ ఫలితాలు ఉంటాయని వారు పేర్కొన్నారు.

# ప్రణాళికతో చదువు పదిలో గెలువు

- **కంగ్టి జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం వెంకట్ రామ్ రెడ్డి**




**చట్టం నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఉన్నత లక్ష్యంతో చదవాలని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకట్ రామ్ రెడ్డి సూచించారు.ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల కళను నిజం చేయాలని కోరారు.... చక్కని చేతిరాతతో అక్షర దోషాలు లేకుండా రాస్తే మంచి మార్కులు సాధించడం చాలా సులభం. భాషపై పట్టు, పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన ఉండాలి. మొదటి భాగంలో ఇచ్చిన పద్య, గద్యాలు జాగ్రత్తగా చదివి సరైన సమాధానాలు రాయాలి. మొదటి పాఠ్యాంశాల్లో కవి పరిచయాలు, నేపథ్యాలు, ప్రక్రియలు చదవాలి. ఈ పాఠాల నుంచి పాఠ్యభాగ సారాంశాన్ని గుర్తుంచుకొని అడిగిన విధంగా వ్యాసరూప ప్రశ్నలకు సమాధానాలు రాయాలి. అవగాహనప్రతిస్పందన విభాగం నుంచి ఎక్కువ మార్కులు సాధించవచ్చు. వ్యాకరణాంశాలపై పట్టు సాధిస్తే తెలుగులో సులభంగా 95 మార్కులకు పైగా వస్తాయి. చక్కని చేతిరాత మాత్రం చాలా ముఖ్యం..అని అన్నారుప్రణాళిక, పట్టుదలతో చదివి పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించాలని ఎంపీడీఓ సత్తయ్య సూచించారు. ముఖ్య అతిధి గా హాజరై వీడ్కోలు సమావేశం లో 10/10 జీపీఏ సాధిస్తారని ఆకాంక్షించారు. విజయానికి ముఖ్యంగా ఓపిక, స్వచ్ఛత, శ్రమ మూడు సూత్రాలు ఉంటాయన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమలతో విద్యార్థిని విద్యార్థులు అందరినికి ఆకట్టుకున్నారు. పిల్లలు తల్లితండ్రులు కూడా వారి నాట్యలు సాంస్కృతిక కార్యక్రమలను చూసి ఆనందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, మండల విద్యాధికారి రహీమొద్దీన్,ఎంపీడీఓ సత్తయ్య ప్రధానోపాధ్యాయులు వెంకట్ రామ్ రెడ్డి,వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# 14 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యం



**చట్టం ధర్పల్లి. ;** 14 నెలల కాంగ్రెస్ పాలన రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని, ధర్పల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జిర్ర మహిపాల్ ఆరోపించారు. మంగళవారం దర్పెల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,కాంగ్రెస్ పాలన రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడి ఉందని జిల్లా భాజపా అధ్యక్షులు దినేష్ గులాచారి చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నాయకులు ముప్పగంగారెడ్డి ,శేఖర్ గౌడ్, అమృతాపూర్ గంగాధర్లు, దినేష్ కులాచార్య విమర్శించడం తగదని జీర్రా మహిపాల్ సూచించారు. భాజపా నాయకులను విమర్శించడం మానుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి పనుల్లో చూపించాలన్నారు. 6 గ్యారంటీలు 420 హామీలను ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని మహిపాల్ ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ప్రజా పాలనలో ప్రజల అభివృద్ధి కాంక్షించే వారైతే ఎన్నికలు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో చిలుక నరేష్ ప్రశాంత్ మండల నాయకులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో బిసి లకు 30 వేల కోట్లను కేటాయించాలి

**చట్టం జగిత్యాల:** జగిత్యాల జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన బిసి సంక్షేమ సంఘం సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మినారాయణ మాట్లాడుతూ తెలంగాణ శాసన సభలో ప్రవేశ పోయే బడ్జెట్ లో బిసి లకు 30 వేల కోట్లను కేటాయించాలని, మునిపట్ల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బిసి లకు గత ప్రభుత్వాలు మొండిచెయ్యి చూపించాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో బిసి లకు 100 కోట్లకు పైగా బడ్జెట్ కేటాయిస్తామని హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలను నామ మంత్రంగానే 6,7 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు రాష్ట్ర జనాభాలో సగానికి పైగా చట్టసభల్లో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు పొందేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని వాటిని అమలు జరిగేలా, బిసి లకు సబ్ ప్లాన్ వెంటనే అమలు చేయాలని, బిసి లకు కాంట్రాక్టులో 40 శాతం బిసి రిజర్వేషన్ కల్పించాలని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా సాంస్కృతిక కార్యదర్శి బొమ్మిడి నరేష్ కుమార్, యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, అనుమల్ల సంజయ్ సామ్రాట్, నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య,లతోపాటు లతోపాటు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాసాయిపేట మండలం బొమ్మారం గ్రామంలో పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**చట్టం న్యూస్ మెదక్:** మెదక్ జిల్లా మాసాయిపేట మండలంలోని బొమ్మారం గ్రామంలో పంట పొలాలను మాసాయిపేట మండల వ్యవసాయ అధికారి సందర్శించడం జరిగింది.యాసంగి సీజన్లో ఎండ తీవ్రత వలన వరి పైరు ఎండి పోతుందని మరియు భూగర్భ జలాలు తగ్గడం వలన వరి పంటలు నీటి ఎద్దడికి గురి కావడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి రామశివరావు చెప్పడం జరిగింది. వరి పైరు ను కాపాడుకోవాలంటే బోరు బావిలోనీ నీటి లభ్యత అనుగుణంగా పంటకు నీరు పెట్టాలని, నీటిని వృధా చేయకూడదని రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ రజిత,మరియు రైతులు శంకర్, స్వామి, యాదగిరి, మల్లేష్, కుమార్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## వైద్య లోపంతో రోగి మృతి – బాలాజీ హాస్పిటల్ సీజ్

- **డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి ఆధ్వర్యంలో చర్యలు**




**చట్టం, షాద్ నగర్:** షాద్నగర్ పట్టణంలోని బాలాజీ మల్టీస్పెషల్టీ ఆసుపత్రిలో వైద్య చికిత్సలో లోపంతో వ్యక్తి మృతి చెందిన ఘటనపై రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వరరావు స్పందించారు. ఈ ఘటనకు సంబంధించి షాద్నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి హాస్పిటల్‌ను సీజ్ చేయాలని ఆదేశాలు అందుకున్నారు.జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు డాక్టర్ విజయలక్ష్మి, వారి బృందం ఆసుపత్రిని సందర్శించి, మృతుడు సామ్య నాయక్ (50)కేశంపేట మండలం, కోనాయిపల్లి పరిధిలోని లచ్చతాండకు చెందిన వ్యక్తి ఇచ్చిన వైద్యం వివరాలను సమగ్రంగా పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బంది డ్యూటీ డాక్టర్లైన సింధు, అఖిల్, ఫైజల్‌లతో డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడి, పేషెంట్ అడ్మిషన్ రిజిస్టర్, కేస్ షీట్, ల్యాబ్ రిపోర్ట్‌లను సేకరించారు.అస్పత్రిని సీజ్ చేసిన అనంతరం, చికిత్స తీరుపై పూర్తి నివేదికను సిద్ధం చేసి జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. దీనిపై అన్ని కోణాల్లో సమగ్ర విచారణ చేపట్టి, ఆసుపత్రి సిబ్బందిపై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె స్పష్టం చేశారు.ఈ సీజ్ ప్రక్రియలో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఫార్మసిస్ట్ ఉదయ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ వెంకటముని పాల్గొన్నారు.

## సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం బోర్గం గ్రామంలో మంగళవారం మాజీ జెడ్పిటిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగభూషణం రెడ్డి సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ప్రారంభించారు. నాగభూషణం రెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా గ్రామ అభివృద్ధి కొరకు 8 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు. గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కి గ్రామ అభివృద్ధి కమిటీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిసి రోడ్ల పనులను నాణ్యతతో కూడిన పనులుగా చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోబిన్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తిక యాదవ్, మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జుల సాయి రెడ్డి, ఓ బి సి మండల అధ్యక్షులు లచ్చవారి నితిన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కురుమే శ్రీను, సాయిబాబా గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గైనిక్ కిరణ్, సొసైటీ చైర్మన్ మోహీనుద్దీన్, బోర్గాం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చీరడి రవి, అబ్బోల్ల శ్రీకాంత్, శివ, చిన్న రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మహా పాదయాత్రకు ప్రజల నీరాజనాలు



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** గులాబీ శ్రేణుల మహా పాదయాత్రలో భాగంగా గోదావరిఖని నుండి బయలుదేరిన పాదయాత్ర మంగళవారం నాటికి సుల్తానాబాద్ మీదుగా కొనసాగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. మహా పాదయాత్రలో హర్షధ్వానాల మధ్య పాదయాత్రకు స్వాగతం తెలుపుతున్న ప్రజల మధ్య నుండి ఘనంగా సాగుతున్న పాదయాత్రలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరు కంటి చందర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన పాదయాత్రలో అడుగడుగునా నీరజనాలను పలుకుతున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్ కుమార్ నాయకులు గంట రాములు, రఘువీర్ సింగ్, బొడ్డు రవీందర్, పెంట రాజేష్, దాసరి ఉష, బొడ్డుపల్లి శ్రీనివాస్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ, నూనెటి సంపత్ కుమార్ యాదవ్, నాయకులు తానిపర్తి మోహన్రావు, సలేంద్ర రాములు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పూదరి చంద్రశేఖర్, లైసెట్టి బిక్షపతి, ఖదీర్ ఖాన్, కనుకుర్తి కార్తీక్, కొంతం సురేష్, వై శ్రీనివాస్, పల్లె మధు బొంకూరి అఖిల్, ముత్యం లక్ష్మణ్ గౌడ్, పందిల లక్ష్మణ్, వహీం, వహీద్, గాజుల అరుణ్, బాలసాని నరేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, ఆకుల శ్రీనివాస్, వేణుగోపాలరావు లవన్ కుమార్, తీగల సదయ్య మెట్టు సమ్మయ్య, మేకల కుమార్ యాదవ్, మనోజ్ సంతోష్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయి

- **దెబ్బతిన్న వంద చెరువుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వండి**
- **చెప్పులరిగే దాకా తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావడం లేదు**
- **నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తున్నారు**
- **శాసనసభలో గళం విప్పిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**



**చట్టం, భైంసా :** ముధోల్ నియోజక వర్గంలో గతంలో భారీ వర్షాలతో వంద చెరువులు దెబ్బతిన్నాయని, దీంతో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని, చెరువుల మరమ్మత్తులకు నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ కోరారు. జీరో అవర్ లో శాసనసభలో ఆయన నియోజకవర్గ సమస్యలపై గళమెత్తారు. చెప్పులు అరిగేదాకా మంత్రుల చుట్టూ ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. హిప్నెల్లి చెరువు మరమ్మత్తులకు రూ.60 లక్షల రూపాయల నిధులు, దొడర్న చెరువుకు రూ.90 లక్షల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు ఫైనాన్స్ క్లియరెన్స్ కావడం లేదన్నారు. ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు పంచాయతీరాజ్ రోడ్డును 100 మీటర్లు తవ్వేశారని, అధికారం ఉందని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని, ఈ విషయంలో దృష్టి సారించి చర్యలు చేపట్టాల్సిందిగా కోరారు. గత ప్రభుత్వం అమ్మవారి ఆలయానికి రూ.42 కోట్లు మంజూరు చేసి వెనక్కి తీసుకుందని, ఇప్పుడున్న ప్రభుత్వం ఆ నిధులను ఇచ్చి పనులను ప్రారంభించాలన్నారు. పలుమార్లు బాసర అభివృద్ధిపై మాట్లాడుతుంటే ప్రభుత్వంలో చలనం రాకపోవడం బాధాకరమన్నారు. త్వరలో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని పనులను ప్రారంభించాలని అసెంబ్లీ సాక్షిగా ఆయన కోరారు. ప్రభుత్వం ఇవ్వకపోతే దాతల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేసుకుంటామని, దీనికోసం అనుమతి ఇవ్వాలన్నారు. వసంత పంచమి వేళ గోదావరి నది ఘట్ల వద్ద రెండు లక్షల మంది పుణ్య స్నానమాచరిస్తే ఏర్పాట్లు లేక భక్తులు ఇబ్బందులు పడ్డ విషయాన్ని గుర్తు చేశారు. దీంతో సంబంధిత శాఖ మంత్రి ప్రభుత్వ దృష్టికి సమస్యను తీసుకువస్తామని నోట్ చేసుకుంటున్నట్లు చెప్పారు.

## నూతన ఎస్పీని కలిసి సన్మానించిన జర్నలిస్టులు



**చట్టం జహీరాబాద్:** సంగారెడ్డి జిల్లాలో ఎస్పీగా విధులు నిర్వహించి నార్కోటిక్ విభాగంలో బదిలీపై వెళ్లిన చెన్నూరి రూపేష్ స్థానంలో పరితోజ్ పంకజ్ జిల్లా నూతన ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించగా మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జహీరాబాద్ ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు ప్రకాష్, రత్నం, మరియు వారి మిత్ర బృందంతో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శాలువ, పూల మాలతో సత్కరించారు.కలిసిన వారిలో జర్నలిస్టులు రత్నం , అదేవిధంగా మోటివేషన్ స్పీకర్ ప్రకాష్,మరియు బృందం సభ్యులు బాబు, రాజు తదితరులు ఉన్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా చేపట్టండి

- **అధికారులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి**




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవ తరగతి బోర్డు పరీక్షల నిర్వహణకు సంబంధించిన సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్షలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో మొత్తం 9129 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని, ఇందుకు గాను 47 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మార్చి 21వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 12:30 నిమిషాల వరకు పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షల ప్రశ్న, జవాబు పత్రాల తరలింపు సమయంలో పోలీసు భద్రతను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద బందోబస్తు ను ఏర్పాటు చేయాలని సూచించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలను నిర్వహించాలని, ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగు నీరు, వైద్య సిబ్బంది, ఓఆర్ఎస్ పొట్లాలు, ఇతర అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల దగ్గర పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షలు జరిగే సమయాలలో కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలను మూసి ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని, 144 సెక్షన్ అమలు పరచి, పటిష్ఠ పోలీసు బందోబస్తు ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రహరీ గోడలు లేని పరీక్ష కేంద్రాల వద్ద అదనపు భద్రత కల్పించాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా పరీక్షల సమయానికి తగ్గట్లుగా ఆయా మార్గాల్లో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడపాలని సూచించారు. ఎటువంటి మాస్ కాపీయింగ్ కు తావు లేకుండా పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం పదవ తరగతి పరీక్షల నిర్వహణపై ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, పరీక్షలను నిర్వహించాలన్నారు. పరీక్షల నిర్వహణకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షలను రాయబోవు విద్యార్థుల మానసిక ఒత్తిడిని దూరం చేసే విధంగా వారిలో మానసిక స్థైర్యం నింపాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఈఓ పి. రామారావు, భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, డిఎంహెచ్ఓ రాజేందర్, విద్యుత్ శాఖ డిఈ వెంకటేశ్వర్లు, విద్యాశాఖ అధికారులు పద్మ, లింబాద్రి, ప్రవీణ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, షీ టీం పై అవగాహన సదస్సు

- **సీఐ ప్రవీణ్ కుమార్**





**చట్టం రామగుండం కమిషనరేట్:** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపెల్లి గ్రామం ప్రధాన రహదారి వద్ద సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రయాణికులకు రోడ్డు భద్రత ,సైబర్ నేరాలు, షీ టీం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు కూడా రోడ్లపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని బైకులపై వెళ్లేటప్పుడు ,ఫోర్ వీలర్ పై వెళ్లేటప్పుడు కానీ అతివేగంగా వెళ్లకూడదని, రోడ్లు దాటేటప్పుడు చూసుకొని వెళ్లాలని ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా రోడ్లు దాటేటప్పుడు అతివేగంగా వెళ్లడం వలన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని,దీనిని ప్రయాణికులు ప్రతి ఒక్కరు గ్రహించాలని సైబర్ నేరాల విషయంలో ఫోన్ల ద్వారా వచ్చే అనౌన్స్ ఫోనులను లిఫ్ట్ చేసినప్పుడు వారికి సంబంధించిన విషయం పై మాట్లాడినప్పుడే వారికి సమాధానం ఇవ్వాలని లేనిచో వారికి సమాధానం ఇవ్వకూడదని,మీకు తెలియని నంబర్ నుండి ఫోన్స్ వచ్చిన మిమ్మల్ని ట్రాక్ చేయడానికి చూసిన మా టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అలాంటప్పుడు మా సాయ సహకారాలు మీకు అందిస్తామని తెలిపారు. అనంతరం మహిళలకు షీ టీం పై అవగాహన సదస్సు నిర్వహిస్తూ మహిళలకు ఎప్పుడైనా ఎలాంటి ఆపద వచ్చినా తక్షణమే మా షీ టీం ను సంప్రదించాలని అలాంటప్పుడు మామహిళా షీ టీంలు తప్పకుండా మహిళలకు రక్షణ కల్పిస్తారని సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భోగె వెంకట్, పోలీస్ సిబ్బంది రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడా అభివృద్ధిలో సహకరించాలి

- **క్రీడా మరియు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ లను కలిసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్**





**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర క్రీడా స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మరియు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం కుమార్ లను మంగళవారం నాడు హైదరాబాద్ లోని వారి కార్యాలయాల్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన, వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగ వర్ధన్, తెలంగాణ రాష్ట్ర క్రీడ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ యువ నాయకుడు శివసేన రెడ్డిని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నాగవర్ధన్ మరియు యువజన నాయకుడు నాగరాజ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. రాష్ట్రంలో ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో క్రీడలకు సంబంధించిన అంశాల్లో యువతకు ప్రాధాన్యం ఇచ్చి యువతరాన్ని అభివృద్ధి వైపు నడిచే విధంగా సహాయ సహకారాలు అందించుటకు కృషి చేయాలని రేపటి భావితరానికి మన యువతరం ముఖ్యం అని చిన్న సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. ప్రీతం కుమార్ ను రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణ రాష్ట్రంలో అతి ముఖ్యంగా వికారాబాద్ జిల్లాలో షెడ్యూల్ కులాలకు సంబంధించిన నిరుద్యోగులు వెనకబడిన యువత చాలా ఉన్నారని గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వం నుండి ఏ ఒక్క అభివృద్ధి పథకం కార్పొరేషన్ ద్వారా లబ్ధి పొందలేదని మన ప్రజా ప్రభుత్వం ఏర్పడినందువల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో ఆశతో అన్నారని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మన నిజమైన లబ్ధిదారులను ముఖ్యంగా నిరుద్యోగులను గుర్తించి వారికి మనం సపోర్ట్ చేసి ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేయాలని కోరడం జరిగింది. గడిచిన ఏడాదిలోపే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సుమారు 5 లక్షల వరకు షెడ్యూల్ కులాలవారు దరఖాస్తు చేసుకొని ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినందుకు కార్పొరేషన్ చైర్మన్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో సత్కరించడం జరిగింది. చైర్మన్ ద్వారా ముఖ్యమంత్రికి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## పల్లె ప్రకృతి వనాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి



**చట్టం, నస్రుల్లాబాద్ :** మంగళవారం రోజు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం, నాచుపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనానం, నర్సరీ ని పరిశీలించారు. అనంతరం గ్రామంలోని గురుకుల పాఠశాలను సందర్శించి పాఠశాలల్లోని, పరిసర ప్రాంతాలను, పరిశీలించి స్థానిక ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనో ప్రకారం, భోజనం అందించాలని సూచించారు. నెమ్లి గ్రామంలో, ప్రభుత్వ వెల్నెస్ సెంటర్ను ఆకస్మిత తనిఖీ చేశారు. స్థానిక వైద్య సిబ్బందితో మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని వైద్యాధికారులకు సూచించారు.అనంతరం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల 10వ తరగతి విద్యార్థుల వీడుకోలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ పరిశీలనలో, ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో సూర్యకాంత్, ఆర్ఐ సాయిలు, స్థానిక గ్రామ సెక్రెటరీలు, వైద్య సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, అనధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధర్పల్లికి రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి రాక



**చట్టం ధర్పల్లి;** ధర్పల్లి మండల కేంద్రంతోపాటు సీతయి పేట గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి బుధవారం ఉదయం పదిగంటల 30 నిమిషాలకు రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి విచ్చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10 గంటలకు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధికారులు అనధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

## నిరుపేద సంక్షేమం కోసం బోర్ బావుల మంజూరు

- **లబ్ధిదారుని భూ పంపిణీ భూమిలో అధికారుల పరిశీలన**




**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** గతంలో ప్రభుత్వం భూ పంపిణీ లో భాగంగా పెద్ద రాతుపల్లి పరిసర ప్రాంతంలో 21 మంది లబ్ధిదారులను ఎంపిక చేసిన ప్రభుత్వం మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. లబ్ధిదారుల సంక్షేమం కోసం భూముల్లో పంటలు సజావుగా పండించుకునేందుకు వీలుగా ప్రభుత్వం వీరందరికీ బోరుబావులను మంజూరు చేస్తుంది. ఇందులో భాగంగానే ఒక్కో లబ్ధిదారునికి బోరు మంజూరు కాగా వీటిని పెద్దపల్లి జిల్లా ఉన్నతాధికారులు. జియాలజిస్టులు మంగళవారం పంటలు భూముల్లో మంజూరైన బోరుబావి లను పరిశీలన చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన భూమిని కలిగిన వారు పెద్దపల్లి జిల్లా సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకొని బోరుబావుల దరఖాస్తులను మండల అధికారుల సమక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నిరుపేద కుటుంబాలకు చెందిన లబ్ధిదారులు అందరూ అర్హులేనని పేర్కొంటున్నారు.

## అసెంబ్లీ ఎదుట బిజెపి ఎమ్మెల్యేల నిరసన



**చట్టం నిర్మల్ ప్రతినిధి :** ఆరు గ్యారెంటీల పేరు చెప్పి గద్దెనెక్కి, ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా వైఫల్యాన్ని అసెంబ్లీ సాక్షిగా నిలదీసిన బిజెపి ఎమ్మెల్యేలు. ప్రజల పక్షాన నిలిచి పోరాడుతున్న బిజెపి ఎమ్మెల్యేల ధాటిని తట్టుకోలేక నిర్మల్ ఎమ్మెల్యే, బిజెపి శాసనసభాపక్ష నేత శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారిని అసెంబ్లీకి రానివ్వకుండా అడ్డుకోవాలని చూసిన కాంగ్రెస్ ప్రభుత్వం. అసెంబ్లీ ఆవరణలో బైఠాయించి, కాంగ్రెస్ ప్రభుత్వ చర్యల పట్ల నిరసన తెలిపిన బిజెపి ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర రెడ్డి పాయల్ శంకర్ పాల్వాయి హరీష్ బాబు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా గారు, రామారావు పటేల పాలుగొన్నారు

## గౌడ కులస్తులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆర్థిక సహాయం



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గౌడ కులస్తుల ఆధ్వర్యంలో జరపతల పెట్టిన రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగలో భాగంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు. గౌడ కులస్తుల కు కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ. గోపగాని సారయ్య గౌడ్ చేతుల మీదుగా రూ.30 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని ఆదేశించిన ఎమ్మెల్యే మంగళవారం కూనవరం గ్రామంలో గౌడ కుల సంఘానికి సారయ్య గౌడ్ చేతుల మీదుగా అందించారు.

## ఉద్యమాల పురిటిగడ్డ ఉస్మానియా యూనివర్సిటీ

- **ఉస్మానియా విశ్వవిద్యాలయంలో నిరసనలు నిషేధంపై విద్యార్థి సంఘాల వ్యతిరేకత**
- **నిరసనలపై నిషేధం వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం. ఏఐఎస్ఎఫ్**
- **సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నేత ఆకాష్ నాయక్ డిమాండ్**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఉద్యమాలు మరియు నిరసనలను నిషేధిస్తూ వెలువడిన సర్క్యులర్‌పై ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...ఈ నిర్ణయం విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులను హరించే విధంగా ఉందని విమర్శించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం 100 సంవత్సరాల చరిత్ర అనేక పోరాటాలు, త్యాగాలకు సాక్ష్యంగా నిలిచిందని, ముఖ్యంగా తెలంగాణ ఉద్యమం సమయంలో ఎంతోమంది వీరులను సమాజానికి పరిచయం చేసిందని ఆకాష్‌నాయక్ పేర్కొన్నారు. చరిత్రపరంగా ఈ విశ్వవిద్యాలయం ప్రజాస్వామ్యానికి మరియు సామాజిక న్యాయానికి పట్టుకొమ్మగా నిలిచిందని, ఇలాంటి నియంతృత్వ నిర్ణయాలు ఈ విశ్వవిద్యాలయం యొక్క ప్రతిష్ఠకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం అని విద్యార్థులు పేర్కొన్నారు.అటువంటి ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయంలో నిరసనలను నిషేధించడం విద్యార్థి సంఘాల దృష్టిలో నియంతృత్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.ఈ నిర్ణయం విద్యార్థుల అసహనానికి దారితీస్తుందని, ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అభిప్రాయపడ్డారు.ఈ ఆదేశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే, తమ హక్కుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

చట్టం సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

CHATTAM NEWS

@ChattamTV

బుధవారం

19.03.2025



# అంగన్వాడీల 48 గంటల మహాధర్నా విజయవంతం

**చట్టం జుక్కల్;** కామారెడ్డిలో రెండు రోజులపాటు తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్. సిఐటియు. ఆధ్వర్యంలో అంగన్వాడీలు తమ న్యాయమైన 23 డిమాండ్లతో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో అంగన్వాడిలా డిమాండ్లపై మాట్లాడి పరిష్కరించాలని కోరుతూ 48 ధర్నా వంటవారపు కార్యక్రమం విజయవంతం ఈ కార్యక్రమం లో. అంగన్వాడి యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు. వి. సురేష్ మాట్లాడుతూ. అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యలపై అనేక సందర్భాలలో తాసిల్దార్ గారికి. ఐసిడిఎస్. ప్రాజెక్ట్ అధికారులకు. ఐసిడిఎస్. బి డబ్ల్యు ఓ. గారికి. జిల్లా కలెక్టర్లకు. స్థానిక. శాసనసభ్యులకు. గౌరవ పార్లమెంట్ సభ్యులకు. శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులకు. వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించకపోగా. అంగన్వాడీలలో డిపార్మెంటుకు సంబంధం లేని అనేక ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు అంగన్వాడీలను సంబంధం లేని పనుల పెట్టి. పని చేసిన దానికి కూడా వేతనాలు చెల్లించకపోగా. అంగన్వాడి సెంటర్లలో జాతీయ నూతన విద్యా విధానం అమలు చేసే ఆలోచనలు రాష్ట్ర ప్రభుత్వం అతి




ఉత్సాహం చూపిస్తుంది ఇది సరైనది కాదని సురేష్ అన్న అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని అంగన్వాడీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని. పెండింగ్లో ఉన్న డి ఏ డి ఏ లను. మరియు ఈవెంట్స్. ఇన్సెంటివ్. బిల్లులు ఇవ్వాలని. అంగన్వాడీలకు నూతన భవనాలు మంజూరు చేయాలని. ఖాళీ ఉన్న అంగన్వాడీ పోస్టుల ను భర్తీ చేయాలని. ప్రతినెల 1వ తేదీ నాడు వేతనాలు ఇవ్వాలని. రిటైర్మెంట్ అయినా అంగన్వాడీ టీచర్స్ లకు రెండు లక్ష రూపాయలను. హెల్పర్స్ లకు. లక్ష రూపాయలు రిటైర్మెంట్ బెనిఫిట్ తక్షణమే రిలీజ్ చేయాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు. నాయకులు. కే చంద్రశేఖర్. పాల్గొని మాట్లాడుతూ. అంగన్వాడీలపై అధికారుల ఒత్తి డీలు. ఆపాలని అంగన్వాడీల న్యాయమైన 23 డిమాండ్లను. రాష్ట్రప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. సిఐటియు. నాయకులు. ఎస్. వెంకట్ గౌడ్. జె. రవీందర్. కె. రాజనర్సు. తెలంగాణ రైతు సంఘం. జిల్లా కార్యదర్శి. మూతి రాం నాయక్. వ్యవసాయ కార్మిక సంఘం. జిల్లా కార్యదర్శి. కొత్త. నరసింహులు. ఎస్ఎఫ్ఐ. జిల్లా అధ్యక్షులు. ఎస్. అజయ్ కుమార్. జిల్లా కార్యదర్శి. ముద్దం. అరుణ్ కుమార్. అంగన్వాడి ప్రాజెక్ట్ లీడర్స్. సెక్టార్ లీడర్స్. అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు. అనంతరం ధర్నా చౌక్ నుండి అంగన్వాడీలు ర్యాలీగా వెళ్లి. జిల్లా. జాయింట్ కలెక్టర్ గారికి. ఐసిడిఎస్. డిడబ్ల్యూ ఓ. గారికి తమ 23 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది.

## ఒత్తిడిని అధిగమించి విజయాన్ని సాధించాలి

- **వాడేకర్ లక్ష్మణ్, మోటివేషన్ స్పీకర్**




**చట్టం, భైంసా;** నిర్మల్ జిల్లా భైంసా మండలం వనాల్పడ్ గ్రామం లో స్థానిక ప్రభుత్వ వానాల్పడ్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్ గారు విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా మాట్లాడారు.

**పరీక్షలలో ఒత్తిడిని జయించాలి – విజయాన్ని అందుకోవాలి**

వారు మాట్లాడుతూ, "పరీక్షలంటే భయపడాల్సిన అవసరం లేదు. అవి మన భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప అవకాశాలు" అని చెప్పారు."ఒత్తిడిని అధిగమించాలంటే మంచి ప్రణాళిక, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం అవసరం" అని వివరించారు.

**పరీక్షల్లో విజయాన్ని సాధించేందుకు ముఖ్యమైన సూచనలు**

పరీక్షకు ముందు సిలబస్‌ను సరైన విధంగా ప్రణాళిక చేసుకోవాలి

విద్యార్థులు తమ బలహీనమైన విషయాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. ప్రతి రోజు కొంత సమయం కేటాయించి రివిజన్ చేసుకోవడం అవసరం.సమయాన్ని సరిగ్గా ఉపయోగించాలిపరీక్షల ముందు చివరి నిమిషం చదువులకు ఆసరా లేకుండా ముందుగానే ప్రిపరేషన్ పూర్తి చేసుకోవాలి. ప్రతిరోజు టైమ్ టేబుల్ రూపొందించి చదువుకోవడం ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చు సరైన నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి

పరీక్షల సమయంలో ఒత్తిడి అధికంగా ఉంటుందని, అలాంటప్పుడు నిద్ర తగ్గించుకోవడం, అనారోగ్యం పాలుకావడం ప్రమాదకరం. తగినంత విశ్రాంతి తీసుకోవడం, పోషకాహారం తీసుకోవడం విజయానికి దోహదపడతాయి ప్రశ్నపత్రాన్ని అర్థం చేసుకుని సమయాన్ని సమర్థవంతంగా వినియోగించాలి

పరీక్షలో ప్రశ్నలను పూర్తిగా చదివి, అవగాహన చేసుకున్న తర్వాతనే సమాధానాలు రాయాలి. ముఖ్యంగా సమయం తగ్గిపోకుండా ముందు నమ్మకంగా తెలిసిన ప్రశ్నరాయడం చేయడం మంచిది.

**ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి**

"నేను చేయగలను" అనే ధైర్యం విద్యార్థులకు విజయాన్ని అందించగలదు. పరీక్షలకు ముందు ధ్యానం చేయడం, చక్కటి విశ్రాంతి తీసుకోవడం, ప్రాణాయామం చేయడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందవచ్చు.

**ఆరోగ్యంగా ఉండాలి – విజయాన్ని సొంతం చేసుకోవాలి**

"తాజాదనం, ఆరోగ్యమే మంచి ఫలితాలకు మార్గం" అని లక్ష్మణ్ గారు వివరించారు.

విద్యార్థులు జాగ్రత్తగా, నియమంతో, సరైన ఆహారం తీసుకుంటూ, నిద్రలేమితో ఒత్తిడికి గురి కాకుండా ముందుకు సాగాలని చెప్పారు.

**విద్యార్థులకు మద్దతుగా ఉపాధ్యాయులు, అతిథులు**

ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయుడు రమేష్ గారు పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందజేశారు. వాడేకర్ లక్ష్మణ్ గారు పెన్నులను పంచి, విద్యార్థులకు తాము విజయాన్ని సాధించగలమనే విశ్వాసాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి ప్రధాన ఉపాధ్యాయులు గణపతి, శేఖర్ వర్మ, జలపతి రెడ్డి, అమిత్ నాయక్, టీ. శ్రీనివాస్, మాలతి రెడ్డి, కే. రమేష్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**"నిద్ర తగినంత ఉండాలి – ఒత్తిడిని తగ్గించాలి"**

"అధిక ఒత్తిడి విజయానికి అడ్డంకి, తగినంత విశ్రాంతి, సమయపాలన విజయానికి మార్గం" అని వాడేకర్ లక్ష్మణ్ గారు తేల్చి చెప్పారు. "ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే, విజయాన్ని సొంతం చేసుకోవడం సాధ్యం" అని విద్యార్థులను ప్రేరేపించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకోండి

- **మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్**



**చట్టం ,భైంసా;**నూతన పథకానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం స్వయం ఉపాధి కోసం చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తు చేసుకోవడానికి SC/ST/BC మరియు మైనారిటీ కులాల వారు అప్లై చేసుకోగలరు...

ఆధార్ కార్డు...
క్యాస్ట్ సర్టిఫికెట్...
ఇన్కమ్ సర్టిఫికెట్ 2025..
బ్యాంక్ అకౌంట్...
తెల్ల రేషన్ కార్డు...
పాస్ ఫోటో...
పాన్ కార్డు...
వికలాంగులు (సదరం సర్టిఫికెట్)...చదువుకున్న సర్టిఫికెట్స్...

పైన తెలిపిన విధంగా అన్ని సర్టిఫికెట్లు తీసుకొని ఆన్లైన్ సెంటర్ లో అప్లై చేసుకోగలరు. అని ముధోల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బోసులే నారాయణరావు పటేల్ పేర్కొన్నారు సోమ సుధీర్ రెడ్డి సేవాదల్ అధ్యక్షులు, ముథోల్ నియోజకవర్గం తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**చట్టం/హనుమకొండ:** సమాజంలో ఆపదలో ఉన్న వారికి దాతలు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయ ప్రాంగణం వద్ద తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. రక్తదాతలకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డిఆర్డిఓ మేన శ్రీను, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన

- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **పెద్దపల్లి జిల్లాలో 20 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు**
- **రామగుండం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**చట్టం రామగుండం కమిషనరేట్:** సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) ను వినియోగిస్తూ విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మండలం గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఎంపిపిఎస్ స్కూల్ , ఇంగ్లీష్ మీడియం లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఎ.ఐ విద్యా బోధన కోసం ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ) ను వినియోగిస్తూ విద్యార్థుల ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన పెద్దపల్లి జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏ.ఐ. విద్యాబోధనను ప్రారంభిస్తున్నామని అన్నారు.ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని, విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 5వ తరగతి చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఎ.ఐ ను వినియోగించడం జరుగుతుందని అన్నారు. పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్లను ఏర్పాటు చేస్తారని, వెనుకబడిన విద్యార్థులను బ్యాచ్ గా ఎంపిక చేసి, తెలుగు ఆంగ్లం గణితంలో ఏ.ఐ. ద్వారా తయారు చేసిన పాఠాల బోధిస్తారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఏ.ఎం.ఓ డాక్టర్ పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువవికాసంతో యువతకు ఉపాధి

- **బండి సుదర్శన్ గౌడ్**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అసెంబ్లీలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినందుకు అలాగే ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనార్టీలకు చెందిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కార్పొరేషన్ ల ద్వారా 6 వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించి..రాజీవ్ యువ వికాసం ద్వారా యువతకు అందిస్తున్న సందర్భంగా చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. నాడు భారత్ జోడో యాత్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారంటీలు ప్రవేశ పెట్టడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అనేక నూతన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావులకు, రాష్ట్ర మంత్రివర్గానికి, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు ఈ సందర్భంగా బండి సుదర్శన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాళ్లాకల్ లో ఉచిత మెగా వైద్య శిబిరం

- **ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వి.ఎస్.టి ఇండస్ట్రీ సౌజన్యంతో.**
- **భారీగా తరలివచ్చి పరీక్షలు చేసుకొని మందులు తీసుకెళ్లిన రోగులు**



**చట్టం మెదక్ ప్రతినిధి :**మెదక్ జిల్లా కాళ్లాకల్ లో నిర్వహించిన ఉచిత మేఘా వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించిందని రేడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఏలేటి రాజ శేఖర్ రెడ్డి తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, వి.ఎస్. టి ఇండస్ట్రీ సౌజన్యంతో మల్లారెడ్డి మల్టి స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో నిర్వహించిన ఉచిత మేఘా వైద్య శిబిరానికి రోగులు భారీగా తరలివచ్చి పరీక్షలు చేసుకొని మందులు తీసుకెళ్లారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ, వివిఎస్ టి ఇండస్ట్రీస్ తూప్రాన్ వారి సహకారంతో మల్లారెడ్డి హాస్పిటల్ సూరారం మేడ్చల్ జిల్లా వారి సౌజన్యంతో కాళ్లకల్ గ్రామంలో పాత గ్రామపంచాయతీ భవనంలో ఏర్పాటు చేసిన మల్టీ స్పెషాలిటీ ఆరోగ్య శిబిరమును తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి ప్రొఫెసర్ ఏ శ్రీరాములు ప్రారంభిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఆరోగ్య శిబిరంలను నిర్వహిస్తూ పేదలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు... ఈ కార్యక్రమం లో మెదక్ జిల్లా చైర్మన్ లయన్ డాక్టర్ ఏలేటి రాజ శేఖర్ రెడ్డి రాష్ట్ర సభ్యులు సింగం శ్రీనివాసరావు, కార్యదర్శి టి.సుభాష్ చంద్రబోస్, వైస్ చైర్మన్ పి. లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి.జీ. శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు పి.దామోదర్ రావు, దేమేయాదగిరి, మద్దెల సత్యనారాయణ, సభ్యులు శ్రీనివాస్, వి. సతీష్ రావు, మల్లారెడ్డి హాస్పిటల్ వైద్య సిబ్బంది, మనోహరాబాద్ మండల వైద్య సిబ్బంది, కాల్లాకల్ విలేజ్ సెక్రెటరీ ఎం.శేషు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు రష్యా ప్రతినిధుల ఆసక్తి....

- **రాష్ట్రంలో అనుకూలతలను వివరించిన మంత్రి శ్రీధర్ బాబు**



**చట్టం రామగుండం కమిషనరేట్:** పరిశ్రమల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపించిన రష్యా ప్రభుత్వ ప్రతినిధులకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం తరపున అన్ని రకాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అసెంబ్లీ సమావేశ మందిరంలో రష్యా ప్రభుత్వ ప్రతినిధులు మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... పారిశ్రామికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, పారిశ్రామికవేత్తలకు కల్పిస్తున్న ప్రోత్సాహకాలను మంత్రి వివరించారు. గ్లోబల్ కేపిటల్ ఆఫ్ ఏఐ గా తెలంగాణను తీర్చి దిద్దేందుకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా 200 ఎకరాల్లో ఏఐ సిటీ ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ ప్రాజెక్టులో రష్యా కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చొరవ చూపాలని ప్రతినిధులను కోరారు. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్ లో ప్రపంచ స్థాయి నిపుణులను తయారు చేసేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామన్నారు. ప్రపంచంలోని అత్యుత్తమ కంపెనీల్లో అధిక శాతం తెలంగాణలో తమ కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. జీసీసీలకు హబ్ , వ్యాక్సిన్ కేపిటల్‌గా హైదరాబాద్ మారిందన్నారు. యూఎస్ తర్వాత అతిపెద్ద జీసీసీని అమ్జెన్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయడం తమకు గర్వకారణమన్నారు. టీ హబ్, టీ వర్క్స్ వంటి సంస్థల ద్వారా నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటీ, ఇన్నోవేషన్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, ఇతర అంశాల్లో రష్యా ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. పౌర సేవలను ప్రజల ముంగిటకు చేర్చేందుకు రష్యాలో అమలవుతున్న ఉత్తమ పద్ధతులపై అధ్యయనం చేస్తామన్నారు. సమావేశంలో రష్యా ప్రభుత్వ ప్రతినిధులు లిడ్మిలా ఒగారోడోవా, డిమిత్రీ స్టారోస్టిన్, రామిల్ ఖిస్మాటుల్లిన్, వెరా ప్రోంకినా, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్ ను ఢీకొన్న బైక్ యువకుడు మృతి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** జాతీయ రహదారిపై బైకు అదుపుతప్పి డివైడర్ను ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా.. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన భిక్కనూరు మండలం జంగంపల్లి శివారులో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబాద్లోని ఈసీఐఎల్కు చెందిన అనంత్ (23), సంజన అనే యువతి బైకుపై నిజామాబాద్ నుంచి హైదరాబాద్కు బైకుపై యలుదేరారు. భిక్కనూరు మండలం జంగంపల్లి శివారులోని శ్రీకృష్ణ మందిరం వద్దకు రాగానే బైకు అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టింది. ఈ ఘటనలో అనంత్ అక్కడికక్కడే మృతి చెందగా సంజనకు తీవ్రగాయాలయ్యాయి. భిక్కనూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జుక్కల్ మండల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భూమయ్య



**చట్టం జుక్కల్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా సాంగేవార్ భూమయ్య ఎన్నికయ్యారు మంగళవారం మండల కేంద్రంలో సమావేశం నిర్వహించి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అలాగే యూత్ అధ్యక్షుడిగా సున్నపువార్ సురేష్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా భూమయ్య మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగుల కార్పొరేషన్‌ను చేర్చాలి

- **ఎన్పి ఆర్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి డిమాండ్**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025 మార్చి 17న ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లతో పాటు వికలాంగుల కార్పొరేషన్‌ను చేర్చాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆశన్న గారి భుజంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్కొని రాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల వేదిక నాయకులు మాట్లాడుతూ... రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం రూ. 6000 కోట్ల నిధులు కేటాయించిందని, దీని ద్వారా 5 లక్షల మంది నిరుద్యోగులకు రూ. 1 లక్ష నుండి రూ. 4 లక్షల వరకు రుణాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అయితే, వికలాంగులకు ప్రాధాన్యత లేకపోవడం తీవ్ర అన్యాయమని పేర్కొన్నారు.2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం సంక్షేమ పథకాలలో వికలాంగులకు 5% రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్‌ల ద్వారా విడుదల చేసిన నోటిఫికేషన్లలో వికలాంగులకు రిజర్వేషన్ అమలు చేయడం లేదని విమర్శించారు.వికలాంగుల కార్పొరేషన్‌ను బలోపేతం చేయకపోవడం వల్ల అది దివాళా తీసే పరిస్థితి ఏర్పడిందన్నారు.రాజీవ్ యువ వికాసం పథకంలో వికలాంగులకు 5% రిజర్వేషన్ అమలు చేయకపోతే, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధమవుతామని వికలాంగుల హక్కుల వేదిక నేతలు హెచ్చరించారు.రాజీవ్ యువ వికాసం పథకాన్ని వికలాంగులకు అందుబాటులోకి తెచ్చి, రిజర్వేషన్ అమలు అయ్యేలా ప్రభుత్వం వెంటనే విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. వికలాంగులకు న్యాయం చేయాలని, లేదంటే భవిష్యత్తులో పెద్దఎత్తున తెలంగాణ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

## దళితునికి దారి చూపించండి

- **చదువుకోలేదు నేను నమ్మి ప్లాటు కొని మోసపోయా పంచాయతీ రూల్స్ నాకు తెలువదు సారు ..**
- **కాదంటే కలెక్టర్ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటా..**



**చట్టంవికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని పులిమద్ది గ్రామంలో గ్రామపంచాయతీ రోడ్డుని కొందరు గ్రామానికి చెందిన వారు ఆక్రమించి రేకుల షెడ్డు వేసుకున్నారని గ్రామానికి చెందిన శివయ్య ఆవేదన చెందుతున్నాడు. గత సంవత్సరాల నుండి ఉన్న రోడ్డుని ఇటీవల కొందరు రోడ్డుకు అడ్డంగా షెడ్డు నిర్మించి మాకు ఇతర ఇండ్లకు రాకపోగాలకు ఇబ్బంది కలగజేస్తున్నారు. ఇట్టి విషయంలో గ్రామ మాజీ సర్పంచ్ సెక్రెటరీ ఫిర్యాదు చేసి పలుసార్లు పంచాయతీ పెట్టిన అక్రమ దారుడు ఏం చేసుకుంటారో చేసుకోండి బెదిరింపులకు గురి చేయడంతో చేసేది ఏమీ లేక కలెక్టర్,ఎంపీడీవో గ్రామ సెక్రెటరీ ఫిర్యాదు చేసిన. ఎంపీడీవో ఏ ఒక్కరోజు వచ్చి చూసిన పాపనా పోలేదని బాధితుడు శివయ్య ఆవేదన వ్యక్తపరుస్తున్నాడు. గ్రామంలో గత 10 సంవత్సరాల క్రితం మాజీ సర్పంచ ్సర్వే నెంబర్ 1 లో దాదాపు 20 ప్లాట్లు ఏర్పాటు చేసి అమ్మడంతో మేము కొనుగోలు చేయడం జరిగిందని అదేవిధంగా గ్రామంలో ఇంటికి టాక్స్ తో పాటు ఇతర ప్రభుత్వ కు సంబంధించిన అన్ని పన్నులు కట్టడం జరుగుతుందని మా ఇంటికి వెళ్లేందుకు ఉన్న రెండు మార్గాలు కబ్జాకు గురైతున్నాయని ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు పట్టించుకోవడంలేదని బాధితుడు శివయ్య పేర్కొంటున్నాడు. బాధితుడు శివయ్య 10 సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన ప్లాటుకు రోడ్డు ఉన్నప్పటికీ ఇటీవల కొందరు రోడ్డుని ఆక్రమించి షెడ్లు నిర్మించుకున్నారు. మా ఇంటికి వెళ్లేందుకు దారి అధికారులు ఇప్పించకుంటే కలెక్టర్ కార్యాలయం ముందు ఆత్మహత్య చేసుకుంటానని బాధ్యతలు పేర్కొంటున్నాడు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు మల్లు స్వరాజ్యం




**చట్టం భూపాల పల్లి ప్రతినిధి :** భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటం నిత్యనూతన చైతన్య స్రవంతిగా వెలుగొందుతూనే ఉంది. ఆ తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం నిర్వహించిన పాత్ర చారిత్రాత్మకంగా నిలిచింది. అంతేగాకుండా అనేక ప్రజా పోరాటాల్లో ఆమె నడుం బిగించి కష్టజీవుల అభ్యున్నతి కోసం అహర్నిశలు ఉద్యమించారు. తెలంగాణ సాయుధ పోరాటయోధులలో ఒకరుగా నిలిచిన మల్లు స్వరాజ్యం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని (ప్రస్తుత సూర్యాపేట జిల్లా ) తుంగతుర్తి మండలం కర్విరాల కొత్తగూడెం గ్రామంలో వందలాది ఎకరాలు కలిగిన భూస్వామ్య కుటుంబంలో భీంరెడ్డి రాంరెడ్డి, చొక్కమ్మ దంపతులకు 1931వ సంవత్సరంలో జన్మించారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో 'స్వరాజ్' అనే నినాదం పట్ల ఆమె తల్లిదండ్రులు ఎంతగానో ప్రభావితులై ఆ స్వరాజ్యోద్యమ కాలాన్ని గుర్తుచేసే విధంగా ఆమెకు 'స్వరాజ్యం' అని పేరు పెట్టడాన్ని చాలా స్పష్టంగా గమనించవచ్చు.మల్లు స్వరాజ్యం భూస్వామ్య కుటుంబంలో జన్మించినను ఆలోచనలు, ఆశయాలు మాత్రం సమ సమాజం వైపుగా పయనింపజేశాయి. ఆమె తన సోదరుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి ( బి.ఎన్. రెడ్డి ) అడుగుజాడల్లో నడిచి క్రమంగా ఆమె తెలంగాణ సాయుధ పోరుబాట దిశగా ముందుకు సాగారు. స్థానిక భూస్వామ్యుల, జమీందారుల నిరంకుశత్వానికి, వెట్టిచాకిరి విధానానికి వ్యతిరేకంగా మరియు రజాకారుల అరాచకాలకు, ఆకృత్యాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన తెలంగాణ సాయుధ పోరాటంలో మల్లు స్వరాజ్యం పదమూడేళ్లకే తుపాకీ పట్టి 'తెలంగాణ ఉద్యమానికి సాయుధ దన్ను'గా నిలిచి ఉద్యమించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భాగంగా మల్లు స్వరాజ్యం మహిళ కమాండర్ గాను ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాలలో ఉద్యమాలు నిర్వహించారు. 1947 లో రజాకార్లు తన ఇంటిని తగులబెట్టినను, నిజాం ప్రభుత్వం తనని పట్టించిన వారికి పదివేల రూపాయల జరిమానాని ప్రకటించినను ఏమాత్రం అధైర్యపడకుండా మరింతగా ముందుకు సాగి తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ఒక వ్యక్తిగా కాకుండా 'ప్రజాశక్తి'గా ప్రజ్వలించి చివరి దశ వరకు వీరోచిత పోరాటం సాగించారు. మల్లు స్వరాజ్యం భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్) తరపున ఉమ్మడి నల్గొండ జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం నుంచి రెండు పర్యాయాలు (19781983 & 19831984) శాసన సభ్యురాలుగా కొనసాగారు. కార్మిక కర్షక సమస్యలపై ఆమె ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఆయా సమస్యల పరిష్కారాల దిశగా ఉద్యమించారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) లో రాష్ట్ర మరియు జాతీయ స్థాయి నాయకురాలిగా మల్లు స్వరాజ్యం అనేక మహిళా సమస్యల పరిష్కారాల కోసం అహర్శిషలు ఉద్యమించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన మద్యపాన నిషేధ వ్యతిరేక పోరాటంలోనూ ఆమె క్రియాశీలంగా ఉద్యమించారు.నా మాటే తుపాకీ తూటా' అన్న పేరుతో మల్లు స్వరాజ్యం ఆత్మకథ వెలువడి ఎందరికో స్ఫూర్తిదాయకంగా నిలిచింది. పీడిత ప్రజానీకానికి పోరాట స్ఫూర్తిని రగిలించిన మల్లు స్వరాజ్యం తన 91 సంవత్సరాల వయసులో 2022, మార్చి 19 నాడు మరణించారు. 'దాదాపు ఎనిమిది దశాబ్దాల పాటు ఎర్రజెండాతో మమేకమైన మల్లు స్వరాజ్యం జీవితం కడవరకు పోరాట స్ఫూర్తితోనే కొనసాగడమే కాకుండా ఎందరికో చెరగని పోరాట స్ఫూర్తిని రగిలిస్తూనే ఉంటుంది' అని నిస్సందేహంగా చెప్పవచ్చు.

**( మార్చి 19 మల్లు స్వరాజ్యం తృతీయ వర్ధంతి )**

**- జె.జె.సి.పి. బాబూరావు రీసెర్చ్ స్కాలర్, సెల్: 94933 19690**

## రాజలింగమూర్తి హత్య కేసులో ప్రధాన నిందితుడు హరిబాబు


- **మరో ఇద్దరు అరెస్ట్**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి ;** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో,గత నెల భూపాలపల్లి పట్టణంలో జరిగిన నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసులో ప్రధాన నిందితుడైన కొత్త హరిబాబు ,ఖాసింపల్లి , భూపాలపల్లి అను అతనిని భూపాలపల్లి పోలీసులు అరెస్టు చేశారు. హరిబాబు పారిపోవడానికి సహకరించిన ములుగు జిల్లాకి చెందిన వట్టే రమణయ్య మరియు రమ అనే ఇద్దరు వ్యక్తులను కూడా అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినారు. ఈ అరెస్ట్ నిమిత్తమై మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఢిల్లీ, జైపూర్ ,ఆగ్రా తదితర ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించి చివరికి నిందితుని ఆచూకీ తెలుసుకొని పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే అరెస్టు అయిన నిందితులను మరల పోలీస్ కస్టడీ తీసుకొని పూర్తిస్థాయిలో విచారించి తదుపరి చర్య తీసుకోబడునని భూపాలపల్లి పోలీసులు తెలిపినారు.

## తెలంగాణ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం

**చట్టం భూపాల పల్లి ప్రతినిధి:**తెలంగాణ సాయుధ ఉద్యమము కి ఊపిరి వారు పౌరుషం లో తనకు తానే సాటి అన్ని ఉద్యమాల్స్లో ముందంజ లో ఉన్న ఆమె వీరోచితం గా పోరాడారు మడమ తిప్పని ధైర్యము వీరి సొంతం ఆత్మ విశ్వాసం తో ఎదిరించిన మల్లు గూర్చి కథలు కథలు గా చెప్పుతారు మల్లు స్వరాజ్యం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు. మల్లు వెంకట నరసింహారెడ్డి సతీమణి. మల్లు స్వరాజ్యం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం కొత్తగూడెం గ్రామంలో 1931లో జన్మించిన మల్లు స్వరాజ్యం నిజాం సర్కారుకు ముచ్చెమటలు పట్టించి, రజాకార్ల పాలిటి సింహస్వప్నమై నిలిచింది. 194548 సంవత్సరాల్లో సాయుధ పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించి నైజాం సర్కారును గడగడలాడించింది. ఈమె పోరాటాల ధాటికి తట్టుకోలేక 194748లో ఈమె ఇంటిని పూర్తిగా దగ్ధం చేశారు. మల్లు స్వరాజ్యం వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనులను మేల్కొల్పింది. ఈమె జానపద బాణీల్లో పాటలు కట్టి స్వయంగా పాడి గ్రామాలలోని ప్రజలను ఆకట్టుకునేది. ఈమె ఆంధ్రప్రదేశ్ శాసనసభకు నల్గొండ జిల్లా తుంగతుర్తి శాసనసభ నియోజకవర్గం నుండి 19781983 19831984సంవత్సరాలలో రెండు పర్యాయాలు సి.పి.ఐ.(ఎం)పార్టీ తరపున ఎన్నికైంది. నల్లగొండకు చెందిన ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణా యోధుడు, పార్లమెంటేరియన్ భీమిరెడ్డి నరసింహారెడ్డి ఈమెకు సోదరుడు. వామపక్ష భావాలతో, స్త్రీల ఆధ్వర్యంలో మొదలైన పత్రిక 'చైతన్య మానవి' సంపాదకవర్గంలో ఈమె ఒకరు స్వరాజ్యం 1954లో మల్లు వెంకట నరసింహారెడ్డిని వివాహం చేసుకుంది. వీరికి ముగ్గురు సంతానం ఇద్దరు కుమారులు గౌతమ్, నాగార్జున, కుమార్తె కరుణ ఉన్నారు. భీమిరెడ్డి నరసింహారెడ్డి మల్లు స్వరాజ్యానికి సోదరుడు వీరమరణం చెందిన 'మట్టారెడ్డి', 'అనంతరెడ్డి'లను స్మరిస్తూ బతకమ్మ పాటశైలిలో ఇలా వివరించింది.

వీరిమట్టారెడ్డి ఉయ్యాలో
ధీర అనంతారెడ్డి ఉయ్యాలో
మీవంటి వీరులు ఉయ్యాలో
మా మధ్య నిలబడి ఉయ్యాలో
మాకు వెలుగులు చూపి ఉయ్యాలో
ఓర్వదీ ప్రభుత్వంబు ఉయ్యాలో
పాత సూర్యాపేట ఉయ్యాలో
పోరాటమును చూడు ఉయ్యాలో
ప్రజల బలమును జూసి ఉయ్యాలో
పారిపోయిరి వాళ్ళు ఉయ్యాలో
మన ప్రజల రాజ్యమును
పొంది తీరాలమ్మ ఉయ్యాలో అని పాడుతారు

మల్లు స్వరాజ్యం వయో భారంతోపాటు ఊపిరితిత్తుల సమస్యతో దీర్ఘకాలంగా బాధపడుతున్న వీరు మార్చి 19 2022 న మరణించారు

**కామిడి సతీష్ రెడ్డి**

**భూపాల్ పల్లి జిల్లా 9848445134 మార్చి 19 న మల్లు స్వరాజ్యం వర్ధంతి సందర్భంగా**

# అసెంబ్లీ సాక్షిగా రేవంత్ రెడ్డి వాక్యలు వాస్తవమే..!!

- **దిగజారుతున్న జర్నలిజం విలువలు..!.**
- **ప్రజా ప్రతినిధులు మాట్లాడే భాష మార్చుకోవాలి.**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :**అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాక్యలు నిజమే కాదా..!? సోషల్ మీడియాలో రాసే వార్తలు, యూట్యూబ్ వీడియోలు చూస్తుంటే అనేక బూతు పురాణాలు మాత్రమే వినిపిస్తున్నాయి. యూట్యూబ్ ఛానల్లలో కర్త క్రియ కర్మ ఏది ఉండదు... జర్నలిజం పేరుతో సోషల్ మీడియాలో ప్రజాప్రతినిధులను భాషను వక్రీకరించి బూతులు తిట్టడం అంటేనే ఓ జర్నలిజంగా రూపు దిద్దుతున్నారు. ఇలాంటి దిగజారే మాటలు వక్ర భాషను మార్చుకోలేనట్లయితే ప్రజాస్వామ్య వ్యవస్థలు కుళ్లిపోయే అవకాశం ఎంతైనా ఉంది. వ్యవస్థలను సరి చేయాల్సింది చట్ట సభలే కదా..!. అందుకే అసెంబ్లీ సాక్షిగా శనివారం రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ మాటలు మాట్లాడారో ఆ మాటలను కొంతమంది జీర్ణించుకోలేక ఫ్రంట్ పేజీల్లో వేసి జర్నలిజాన్ని దిగజార్చే విధంగా జర్నలిస్టును అవమానపరిచే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నాడు అని ఆరోపణలు చేయడం దేనికి సంకేతం. ప్రతిపక్షంలో ఉన్న ఆయన ఏ భాష మాట్లాడారు అదే భాషను జర్నలిజం వాడుతుంది అనడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ప్రింట్ మీడియా అంటే ఎంతో గౌరవం విలువలు ఉండేవి ఏనాడైతే ,సోషల్ మీడియా,డిజిటల్ పేపర్స్ మొదలయ్యాయో, పూర్తిగా దిగజార్చే విధంగా రాతలు రాయడం పూతలు వేయడంతో వ్యక్తిగత రాజకీయాల కోసం కొందరు స్వార్థం కోసం ప్రజాప్రతినిధిని టార్గెట్ చేసుకొని వ్యక్తిగత దూషణలకు వ్యక్తిగత విమర్శలకు దారితీస్తూ జర్నలిస్ట్ యొక్క ఆత్మ గౌరాన్ని దెబ్బతీసే విధంగా,1 వ్యవహరించడం సరైనది కాదు. వ్యక్తులను గౌరవించడం వ్యవస్థను బలోపేతం చేయడంలో జర్నలిస్టు పాత్ర కీలకమే. తప్పు చేస్తే ఎవరైనా ప్రశ్నించే స్వేచ్ఛ జర్నలిస్టులకు ఉంది. కానీ జర్నలిస్టు తప్పు చేస్తుంటే కట్టడి చేసే అధికారం ప్రభుత్వాలకు మాత్రమే ఉంటుంది. జర్నలిస్టుల ముసుగులో వ్యక్తిగత జీవితంలోకి ప్రవేశించి అవకాశం వచ్చింది కదా అని వక్ర భాషలో మాట్లాడడం బూతులు మాట్లాడుతుంటే సరైనదేనా..? నేటి పత్రికా రంగంలో వ్యక్తులు సంస్థలు జర్నలిజం నిబంధనలను విలువలను పూర్తిగా మర్చిపోయి కేవలం వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకుంటూ అభిరుచి లేని భాష, అనాధారిత కథనాలు, వ్యక్తిగత దూషణలు, సెన్సెషనల్ వార్తల కోసం తప్పుడు ఆరోపణలు చేయడంతో ఇలాంటి జర్నలిస్టులపై చర్చకు తెచ్చే విధంగా వ్యవహరించడమే అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ముఖ్యమంత్రి అసలైన జర్నలిస్టు ఎవరో గుర్తించి లిస్టు తయారు చేయండి అని చెప్పి దానిపై చర్చ పెడదాం అని చెప్పడడంలో తప్పిదం ఎలా అవుతుందో సోషల్ మీడియాలో మాట్లాడే వ్యక్తులు చెప్పాల్సిందే. బావ స్వేచ్ఛ ఉన్నప్పటికీ దానిని అలుసుగా తీసుకొని ఇష్టం వచ్చినట్లు ప్రజా ప్రతినిధులపై వ్యక్తిగత దూషణలకు వెళ్లడం ప్రమాదకరమైన జర్నలిజం అని చెప్పుకోవాలి. అది జర్నలిజం కాదు స్పెషలిజం అని చెప్పుకోవాలి. ఈ స్పెషలిజాన్ని మార్పు చేయాల్సిన అవసరం ఉంది. జర్నలిస్ట్ విలువలు పత్రికా విలువలను కాపాడాల్సిన బాధ్యత కూడా జర్నలిస్టుల పైన ఉంది. ఇంకొకసారి ఇలాంటి చర్చలకు వచ్చే విధంగా జర్నలిస్టులు వ్యవహరించ కూడదు. ఇప్పటికైనా వ్యక్తులను గౌరవించడం జర్నలిస్టులపై ఎంతో బాధ్యత ఉంది. బాధ్యతను సక్రమంగా నిర్వహించి ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా ఉండాల్సిన అవసరం ఉంది.కీచక సంస్కృతిని మర్చిపోయి ప్రజాస్వామ్యాన్ని రక్షించే విధంగా పత్రికలు సమాజానికి సందేశాన్ని పంపే విధంగా ఉండాలి. జర్నలిస్టుల ఆత్మ గౌరాన్ని కూడా కాపాడుకోవాల్సిన అవసరం జర్నలిస్టు పైనే ఉంటుంది. బాధ్యతరహితంగా వ్యవహరించాలి. ప్రజా ప్రతినిధుల భాషను మార్చుకోవాలి.లేదంటే ప్రమాదమే సభలు ,సమావేశాలు, చట్టసభలలో, ప్రజావేదికలలో మాట్లాడే ప్రజా ప్రతినిధులు సైతం తమ భాష మార్చుకోనట్లయితే జర్నలిస్టులు కూడా అదే భాష వాడుకోవాల్సిన అవసరం ఉంది. చిత్తశుద్ధితో మాట్లాడే ముందు నా భాష ఏంటి నేను ఎలా మాట్లాడుతున్నాను అనే విధానం ముందుగా ప్రతి విమర్శ చేసుకోవాలి. మీరు పరుష పదజాలాలను వాడటం వల్ల జర్నలిస్టులు కూడా ఆ భాషను నేర్చుకోవాల్సిన అవసరం వచ్చింది. ఏ చిత్త శుద్ధితోనైతే చట్ట సభలో మాట్లాడుతున్నారో అదే చట్టసభలలో మీరు మాట్లాడే భాష ఏంటి..? నాడు ఎంత గౌరవంగా నాయకుడు ఉండేవారో ఆ గౌరవాన్ని పూర్తిగా దిగజార్చుకున్నారు.. ముఖ్యమంత్రి హోదాలో ఉండి పూర్తిగా దిగజార్చే విధంగా ప్రజలు నేర్చుకునే విధంగా మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పుడు చట్టసభలలో నీతులు చెప్పడం కాదు ముందు మనం ఏం మాట్లాడమో అదే భాషను జర్నలిస్టులు రాస్తున్నారు. అన్నది తెలుసుకోవాలి. మా జర్నలిస్టులకు చట్టసభ అంటే ఎంతో గౌరవం ఉంది. ప్రజా ప్రతినిధిగా గౌరవంగా ఉండే భాష, సంస్కృతి సంప్రదాయకంగా వ్యవహరిస్తే, బాగుండేది.అ గౌరవాన్ని మీరు నిలుపుకోలేనప్పుడు జర్నలిస్టులు అదే భాష వాడుకోవాల్సిన అవసరం వచ్చింది కదా..? చట్టసభలలో చర్చ జరిపి, చట్టం చేసే ముందు ప్రజా ప్రతినిధులకు ,జర్నలిస్టులకు ఆ చట్టం వర్తించే విధంగా ఉండాలని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. అటు ప్రజా ప్రతినిధులు ఇటు జర్నలిస్టులు తమ భాషను వక్రీకరించి బూతు పురాణాలను ఎలక్ట్రిక్ మీడియా ,సోషల్ మీడియా, పత్రికలలో,చట్టసభలలో, ప్రజా వేదికలలో బహిరంగ సభలలో మాట్లాడి ఒక వర్గానికి వ్యతిరేకంగా, ఒక వర్గానికి అనుకూలంగా, మరో వర్గానికి ప్రతికూలంగా భాషను వక్రీకరించి మాట్లాడితే చట్టం జర్నలిస్టులకు, ప్రజాప్రతినిధులకు సమానంగా వర్తించే విధంగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది

**వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## విద్య, సాంస్కృతిక అభివృద్ధికి వేడుకలు దోహదం

- **మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్**




**చట్టం షాద్ నగర్ ప్రతినిధి:**కొత్తపేట్ గ్రామంలోని పీఎం జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో మంగళవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా డే కల్చరల్ ఈవెంట్ లో ముఖ్య అతిథిగా కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ప్రోత్సాహం అందించారు.విద్యార్థులు రంగురంగుల దుస్తులతో నృత్యాలు, గీతాలు, నాటకాల ప్రదర్శనలతో అదరగొట్టారు. వారు చూపించిన ప్రతిభకు హాజరైన ప్రతి ఒక్కరూ ముగ్ధులయ్యారు. విద్యార్థుల ప్రతిభను మెచ్చుకున్న విశాల శ్రావణ్ రెడ్డి మాట్లాడుతూ.... విద్యార్థులు ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయి. విద్య, సాంస్కృతిక అభివృద్ధికి ఇలాంటి వేడుకలు ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ సి.ఎం. శేఖర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ముగింపులో విశేష ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు విశాల శ్రావణ్ రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్కూల్ కమిటీ, ఉపాధ్యాయులకు వారు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## అమ్మవారిని దర్శించుకున్న బిజెపి మంత్రి



**చట్టం ,బాసర;** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో మంగళవారం పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో తెలంగాణ సంఘటన మంత్రి కార్యదర్శి చంద్రశేఖర రావు అమ్మవారిని దర్శించుకున్నారు అంతకుముందు వీరు రాకతో బాసర భారతీయ జనతా పార్టీ నాయకులు పుష్పగుచ్చంతో స్వాగతం పలికి నేరుగా అమ్మవారి దర్శనానికి తీసుకెళ్లారు గర్భగుడిలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేపట్టగా వేద పండితుల వేదమంత్రాలు మధ్య మా మంగళహారతిని అందించిన వైదిక బృందం అనంతరం అమ్మవారి తీర్థ రద్దు ప్రసాదాలు విశేష వస్త్రాలను బహుకరించారు నేరుగా వేములవాడ అతిథి గృహంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలతో సమావేశం కాగా తెలంగాణ రాష్ట్రంలో సంస్థ గత ఎన్నికల్లో నెమలి అన్ని ఎల్లికలు మన పార్టీదే జయ కేతనం ఎగరవేయాలని రానున్న కాలంలో తెలంగాణలో కాబోయే ముఖ్యమంత్రి బిజెపి నాయకుడే అని పేర్కొన్నారు మనదేశంలో రోజురోజుకు దాడులు జరుగుతున్న అయిన మన దేశ సంస్కృతి కాపాడుకోవాలంటే శాంతియుత మార్గాన్ని పెంచుకోవాలని వారు తెలిపారు ఈ ఈ కార్యక్రమంలో బాసర బిజెపి మండల అధ్యక్షులు పుట్నాల సాయినాథ్ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు రవి పాండే న్యాయవాది పటేల్ రాష్ట్ర బిజెపి కౌన్సిల్ మాజీ బాసర సర్పంచ్ పోతగంటి సతీష్ ప్రతాప్ రావు మనోహర్ రావు మారుతి పటేల్ బాసర మండల కేంద్రముతో పాటు వివిధ గ్రామాలకు చెందిన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ నీటి సమస్యల ఫిర్యాదు కోసం బాక్స్ ఏర్పాటు చేయండి



**చట్టం ప్రతినిధి కోరుట్ల:**జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలోని మిషన్ భగీరథ నల్ల పైప్లైన్లకు మోటార్లను బిగించడం వల్ల నీటి సమస్య ఏర్పడుతుంది. ఈ వేసవికాలం మొదలైనప్పటినుండి మేట్ పల్లి ప్రాంతంలో మిషన్ భగీరథ నల్లాల ద్వారా గతంలో కంటే ఇప్పుడు చాలా వరకు నీరు సరిగా రావడం లేదు దీంతో మా కుటుంబాలకు నీరు సరిపోవడం లేదు కొంత మంది మిషన్ భగీరథ నల్లాలకు మోటార్లు బిగించడంతో నీటి సమస్య ఏర్పడింది ఇలాగే నీటి సమస్యలు కొనసాగితే ఏప్రిల్ మే నెలల లో పాఠశాలకు వేసవి సెలవులు కారణంగా విద్యార్థులు ఇంటికి రావడం వలన నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది కానుక మిషన్ భగీరథ అధికారులు నల్లాలకు మోటార్లు ఎవరు ఎవరు బిగించారో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని మేట్ పల్లి పట్టణ ప్రజలకు మిషన్ భగీరథ నీరు ఈ వేసవికాలంలో కొంత ఎక్కువ నీరు,సమయం పెంచి నీటి సమస్యలు తీర్చగలరని కోరుకుంటున్నాం. అలాగే నీటి సమస్యల పరిస్కారం, ఫిర్యాదులకోసం, మున్సిపల్ ఆధ్వర్యంలో ఫిర్యాదుల బాక్స్ ను ఏర్పాటు చేయగలరని మున్సిపల్ అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గోరుమంతుల సురేందర్, కుర్మ దేవయ్య, సోమిడి మహేందర్, తిరుపతి తదితరులు ఉన్నారు.

## పరీక్ష కేంద్రానికి పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి రాజు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్;** జిల్లా విద్యాశాఖ అధికారి మండల విద్యాశాఖ అధికారి కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం, నెమ్లి జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో, పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న సందర్భంగా మంగళవారం రోజు, పాఠశాలలోని, పరీక్ష కేంద్రాన్ని, పరిశీలించి విద్యార్థుల సౌకర్యాలు మేరకు మంచినీటి సౌకర్యం విద్యుత్, ఫర్నిచర్, విద్యార్థులకు సరిపడ సౌకర్యాలు ఎలా ఉన్నాయని పరిశీలించారు ఈ పరిశీలనలో, డీఈఓ రాజు, మండల విద్యాశాఖ అధికారి, చందర్, పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమాఖ్య దశాబ్ది ఉత్సవాలు



**చట్టం, నాగోల్:** మహిళలకు మొదటి స్థానం ఇచ్చే పార్టీ బిజెపి అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమాఖ్య వ్యవస్థాపకులు, అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన దశాబ్ది ఉత్సవాలకు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉప్పల రాజ్యలక్ష్మి పలువురు పేద విద్యార్థులకు సైకిళ్ళు, పలువురికి చదువు కోసం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. స్త్రీ జాతి స్వేచ్ఛ సమానత్వం కోసం, వారి హక్కులు, మహిళా సాధికారికత కోసం అనాది కాలం నుండి పోరాటం జరుగుతుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధితో పాటు పలు రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. మహిళలకు భారతదేశంలో లభించే గౌరవం ఏ దేశంలోనూ లభించదన్నారు. అద్వితీయమైన కృషి, పట్టుదలతో రాణిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఉప్పల రాజ్యలక్ష్మిని వారు అభినందించారు. వారు మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఇంటర్నేషనల్ వాసవి మహిళా సమాఖ్య వ్యవస్థాపకులు, అధ్యక్షురాలు ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ..ప్రతి మహిళ రాజకీయంగా ఎదగాలని, అదేవిధంగా ప్రభుత్వాలు మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలను అణగదొక్కాలని చూస్తే సహించబోమన్నారు. బేటి పడావో బేటి బచావో ఎజెండాలో భాగంగా ఎంతోమంది పిల్లలకు విద్య, వైద్యం అందిస్తూ ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నామన్నారు. అందరి ఆశీర్వాదంతో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా మహిళలకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఉప్పల రాజ్యలక్ష్మి శ్రీధర్ గుప్తా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, మహిళలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీకోటి ప్రవీణ్, ఉప్పల శ్రీనివాస్ గుప్తా, పలువురు నాయకులు మరియు నగరం నలుమూలల నుండి వేల మంది మహిళలు పాల్గొన్నారు.

## బాసర ఆలయ అభివృద్ధిపై మాట్లాడిన ముధోల్ ఎమ్మెల్యే

- **మండల అధ్యక్షులు సాయినాథ్ పటేల్**



**చట్టం, బాసర ;**శాసనసభ సమావేశంలో భాగంగా ముందు నియోజకవర్గ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ బాసర ఆలయ అభివృద్ధిపై మాట్లాడడం చాలా సంతోషకరంగా ఉందని బాసర మండల అధ్యక్షులు పుట్నాల సాయినాథ్ పటేల్ హర్షం వ్యక్తం చేస్తూ తమ సంభాషణలు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల కాలం నుండి బాసర ఆలయం అభివృద్ధికి నోచుకోక పోవడంతో తమ గళాన్ని అసెంబ్లీ అందరు ఎమ్మెల్యే ముందర సభాపతికి వినిపించడం జరిగింది గతంలో పాలకులు ఆలయ అభివృద్ధిపై నిధులు అందిస్తామని వెన్నుకి మల్లించడంతో ఆలయ అభివృద్ధి కుంటుపడిందని ఇప్పటికైనా స్పందించి ఎమ్మెల్యే చెప్పిన మాటలను అభివృద్ధి బాటలో బాసరాల నడిపించే విధంగా చూడాలని వారు పేర్కొన్నారు వీరి వెంట మారుతి పటేల్ కొండూరి ప్రతాప్ రావు రవి పాండే రమేష్ శంకర్ మనోహర్రావు బిజెపి నాయకులు తదితరులు ఉన్నారు

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
బుధవారం
19.03.2025


# సీఎం రేవంత్ రెడ్డి మాటల్లో మర్మమేంటి...







**చట్టం, నిర్మల్ ప్రతినిధి;**అసెంబ్లీ సాక్షిగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయా.... అసెంబ్లీలో రేవంత్ రెడ్డి వాక్యలు బలం చేకూరుతున్నాయా.... ఏలేటి మహేశ్వర్ రెడ్డి మా మంచి మిత్రుడు అని చెప్పి .. అవసరమైతే మా పక్క సిట్ లోనే కూర్చుంటాడని చెప్పకనే చెప్పినట్ల..!? పార్టీ మార్పు జరుగుతుందా..? రేవంత్ రెడ్డి మాటలలో అంతర్యమేంటో ...? నిర్మల్ నియోజవర్గంలో మరింత రాజకీయం వేడి పుట్టిస్తుందా..?. పొమ్మనలేక పొగ పెడుతున్నారా..? రేవంత్ రెడ్డి మాటలు దేనికి దారి తీస్తున్నాయి... కాంగ్రెస్ పార్టీపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఎన్ని విమర్శలు చేసినా డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు కౌంటర్ వెయ్యకపోవడంతో మరింత బలం చేకూరుతుందా...? ఏదైనా లోపాయికారీ ఒప్పందం కుదిరిందా... మాజీ మంత్రి ధర్నా చేయడం వెనుక ఎన్నో అనుమానాలకు దారితీస్తుంది. నిండు అసెంబ్లీ సాక్షిగా మేము మంచి చేసుకుంటే ఆయన ఇక్కడ కూర్చుంటారని అనడం దానిపై ఎలాంటి కౌంటర్ వేయకపోవడం పట్ల పలు అనుమానాలకు దారితీస్తుంది. బిజెపిలో రాష్ట్ర అధ్యక్ష పదవి ఎంపికపై స్పష్టత రాకపోవడం బిజెపిలో సైతం వర్గ విభేదాలు ఏర్పడడమే సీఎం మాటలకు బలాన్ని చేకూరుతుందని చెప్పాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించి, బిజెపి రాబోయే ఎన్నికల వరకు అధికారం చేపడుతుందని గంపెడు ఆశలు పెట్టుకుంది.కానీ అతను బిజెపి పార్టీ ఆశలపై నీళ్లు చల్లే అవకాశం లేకపోలేదు..రాజకీయం ఎప్పుడు ఎటు వైపు మారుతుందో తెలియదు.. అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వాక్యలతో బిజెపికి మరింత భయం పుట్టినట్లేనా..!? ఒకవేళ మహేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ లో చేరితే మంత్రి పదవి ఖాయమేనా...ఇలా ఎన్నో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే బీజేపీతో లోపాయికారీ ఒప్పందం జరుగుతుందని మాజీ మంత్రి కేటీఆర్ పదేపదే ఆరోపణలు చేయడం బలం చేకూరుస్తుంది. అదే జరుగుతే బీజేపీ నుండి ఎంతమంది శాసనసభ్యులు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారో తెలియాల్సి ఉంది. రేవంత్ వాక్యలను మహేశ్వర్ రెడ్డి ఖండించకపోవడం నిర్మల్ నియోజవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు సైతం అయోమయానికి గురవుతున్నారు. నిర్మల్ రాజకీయం ఇప్పటికే రాష్ట్రంలో ప్రత్యేకంగా గుర్తింపు ఉంది. నిర్మల్ లో ఏ పార్టీ గెలుస్తుందో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారం చేపట్టాలని, ప్రతిపక్షంగానే ఉంటుందన్నది ప్రచారం కూడా లేకపోలేదు. ఇప్పటికి కూడా అదే పరిస్థితి నెలకొంది. గతంలో ఏలేటి మహేశ్వర్ రెడ్డి గెలిచినప్పుడు కాంగ్రెస్ అధికారం చేపట్టింది. బిఎస్పి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన ఐకే రెడ్డి.. టిఆర్ఎస్లో చేరిన తర్వాత మంత్రి పదవి తెచ్చుకున్నారు. రెండోసారి స్వల్ప మెజారిటీతో మళ్ళీ ఐకే రెడ్డి గెలవడం జరిగింది. రాష్ట్రంలో మళ్లీ టిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో రెండోసారి కూడా మంత్రి పదవి వరించింది. రేవంత్ వర్సెస్ ఏలేటి అన్నట్లు ఉండేది . కానీ కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి హిందుత్వ సెంటిమెంట్ తో 50 వేల మెజార్టీతో గెలిచినా ఫలితం శూన్యమైంది. కాంగ్రెస్లో ఉంటే మంత్రి పదవి ఖాయమన్నట్లు ప్రచారం కూడా జరిగింది. కాంగ్రెస్ ను వీడడం. అధికారంలోకి కాంగ్రెస్ రావడం ఏలేటి మహేశ్వర్ రెడ్డి కి నిరాశను మిగిల్చింది అని చెప్పవచ్చు. ఏది ఏమైనా నిర్మల్ నియోజకవర్గంలో మరింత రాజకీయం వేడి మొదలైతుంది. కాంగ్రెస్ లో ఇప్పటికే మూడు గ్రూపులు ఉండగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేరితే ఐకే రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి బిజెపిలో చేరుతాడనే ప్రచారం కూడా లేకపోలేదు. బీజేఎల్పి నేతగా మహేశ్వర్ రెడ్డి ఎన్ని విమర్శలు చేసినా కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రెసిడెంట్ ఎలాంటి కౌంటర్ వేయకపోవడం ఇప్పటికే ఐకే రెడ్డి వర్గం శ్రీహరి పై అసంతృప్తితో ఉన్నారని చెప్పాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి మంచి మిత్రుడు అని చెప్పుకుంటూ మేము మంచి చేస్తే మా పక్కనే కూర్చుంటాడని అనడం మరింత బలం చేకూరుస్తుంది. అదే జరుగుతే నిర్మల్ లో బిజెపి పార్టీ పూర్తిగా తూడుచుకు పెట్టకపోతుందా అనే ప్రచారం. కానీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాత్రం కాంగ్రెస్ పార్టీలో చేరే పరిస్థితులు మాత్రం కనిపించడం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏదైనా జిమ్మికులు చేస్తూ టీఆర్ఎస్ ని ఇరుకున పెట్టే విధంగా వ్యవహరిస్తున్నాడా అనేది చూడాలని వారి సన్నిహితులు తెలుపుతున్నారు, ఆనాటి శత్రువులే ఈనాటి మంచి మిత్రులా.. అసెంబ్లీ సాక్షిగా ఆ సంభాషణ ఎందుకు వచ్చినట్లు... అదే జరుగుతే మాజీ మంత్రి పరిస్థితి ఏంటి..? ఉద్యమ నాయకుడు శ్రీహరి రావు కాంగ్రెస్ లో ఉంటారా..!? అసలు రాజకీయ పరిస్థితులు ఎటువైపు మొగ్గు చూపుతున్నాయి.

**వెంకగారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ**
**9848559863**

## పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



**చట్టం మాసాయిపేట;**మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండలంలో జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలల్లో చదువుకున్న సీనియర్విద్యార్థులు క్రమశిక్షణతో పాటు కష్టపడి చదివి అత్యధిక మార్కులు సాధించాలని పాఠశాల విద్యార్థులతోపాటు ప్రధానోపాధ్యాయులు ధర్మపురి తెలిపారు అదేవిధంగా మంగళవారం పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరపడంతో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు గురు కాకుండా ఎకగ్రాతతో చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని అలాగే సీనియర్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ పరీక్షల పై పల్సు సూచనలు చేశారు ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు అలాగే ఈ కార్యక్రమంలో 19992000 బ్యాచ్ పూర్వ విద్యార్థులతో పాటు పాలు కళాశాల యాజమాన్యం వారు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు అందించారు. అదేవిధంగా 1999 2000 కురువ విద్యార్థులు కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు

## ఇచ్చిన హామీ నిలబెట్టుకున్న మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రెండోవార్డు పరిధిలో బీసీ కాలనీలో ఇటీవల నెలకొన్న తాగునీటి సమస్య బోర్లు ఎత్తిపోవడంపలువురు కాలనీ వాసులకు నీటి ఎద్దడి సమస్య ఏర్పడింది. ఈ తాగునీటి సమస్యను అలాగే కాలానిలో నెలకొన్న పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని ఇటీవల మున్సిపల్ కమిషనర్ మహేష్ ను కాలనీవాసులు కోరగా స్వయంగా బీసీ కాలనీలో పర్యటించిన కమిషనర్ మహేష్ తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీ మేరకు.. బోర్ ఎత్తిపోయకుండా మంగళవారం మరమ్మత్తు పనులను ప్రారంభించడం జరిగింది. దీంతో కాలనీ వాసులకు నీటి సమస్యను పరిష్కరించిన అధికారులు రానున్న రోజుల్లో సైతం ఎలాంటి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కాలానిలో తాగునీటి సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులు మున్సిపల్ కమిషనర్ మహేష్ కు ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి రతోత్సవంలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్



**చట్టం / పరకాల;** వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కొమ్మాల శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ప్రత్యేక స్వాగతం పలికారు. ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్, ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను, చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం స్వామి వారి రతోత్సవంలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వయంపాలన దినోత్సవం



**చట్టం లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం "స్వయంపాలన దినోత్సవం" నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాములు తెలిపారు. ఈ సందర్భంగా, విద్యార్థులే పాఠశాల ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. స్వయంపాలన దినోత్సవం లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాసు దీపక్, ఉపాధ్యాయులుగా అక్షయ, కీర్తన. ఆర్ట్ టీచర్ మనుశ్రీ, డాన్స్ టీచర్ గా పృత్విక, పిఈటిగా అభిరామ్ గౌడ్, అటెండర్ ఎల్లయ్యలు వ్యవహరించారు. స్వయంపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థుల ప్రతిభపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బత్తుల రాములు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఓంకార్, మాధురి తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

**చట్టం న్యూస్ మోస్రా;** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల్ పరిధిలోని చింతకుంట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద 15 లక్షలు మంజూరు కావడంతో సీసీ రోడ్ పనులు మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిషన్ రెడ్డి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగసాయ గౌడ్, పీసీసీ డెలికేట్ ప్రవీణ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నాగుల స్వామి గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, పాల్గొని బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాల్ రాజ్ కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఎమ్మెల్సీ కవిత పోరాటం తో నే బీసీ బిల్లు ఆమోదం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ జాగృతి మరియు యునైటెడ్ పూలే ఫ్రంట్ బీసీ సంఘం ఆధ్వర్యంలో చాలా రోజులుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. నాటి నుంచి మరి బీసీలను బీసీ కులాలను ఏకం చేస్తూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అదేవిధంగా బీసీ సంఘాలను ఏకం చేస్తూ మరియు వారు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ తో పాటు మరి బీసీలకు విద్య ఉద్యోగాలలో కూడా 42 శాత రిజర్వేషన్ను అమలు చేయాలని వారు ఇంద్ర పార్క్ దగ్గర ధర్నా కావచ్చు అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు అనేక కార్యక్రమాల ద్వారా నిత్యం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ మంగళవారం రోజున విజయం సాధించినటువంటి పరిస్థితి ఒకే బిల్లు పెట్టి చేతులు దురుకుందామనుకునే ప్రభుత్వ ప్రయత్నాలను ఎండగడుతూ రెండు బిల్లులు పెట్టాల్సిందే అని డిమాండ్ చేసి సాధించిన ఘనత తెలంగాణ జాగృతి. మరియు యునైటెడ్ పూలే ఫ్రెండ్ ది బీసీల వెనువంటే ఉండి వారి ఆర్థిక అభివృద్ధికి మరియు సంక్షేమానికి అండగా ఉంటానని పలు మార్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పడం జరిగింది వారు బీసీల వెంట నడిచి బీసీ బిల్లు ఆమోదం దిశగా ఉద్యమించినందుకు ఎమ్మెల్సీ కవిత గారికి మరియు యునైటెడ్ పూలే ఫ్రెంట్ రాష్ట్ర అధ్యక్షులు బోళ్ల శివశంకర్ గారికి సిద్దిపేట జిల్లా యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు పడిగే ప్రశాంత్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## పరకాల బస్టాండ్ కేంద్రంలో చలివేంద్రం ఏర్పాటు..



**చట్టం / పరకాల ;**పరకాల బస్ స్టేషన్ లో శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చలివేంద్రం (కూల్ వాటర్) కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. పరకాల పట్టణానికి చెందిన వైశ్య మిత్రులు అరుణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్ యజమాని గందె వెంకటేశ్వర్లు , సంజయ్ మెడికల్స్ యజమాని నాగబండి సంజయ్ , గంగా వాటర్ ప్లాంట్ యజమాని ఇమ్మడి లక్ష్మణ్ ఆధ్వర్యంలోప్రజా సేవలో భాగంగా చలివేంద్రం ను ఏర్పాటు చెయ్యడం జరిగినది .ఇట్టి కార్యక్రమం శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చలివేంద్రమును ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పరకాల బస్టాండ్ లోకి చుట్టుపక్కల మండలాల ప్రజలు నిత్యం విద్య వ్యాపార అవసరాల నిమిత్తం కోసం రవాణా చేస్తుంటారు. అందులో భాగంగా వేసవికాలం దృష్ట్యా ప్రజల దహర్తి తీర్చడానికి మా వంతు సహాయంగా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఎండాకాలం మార్చి మాసం మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చే సదుద్దేశంతో తమ వంతు సహాయం అందించే దిశగా పరకాల బస్టాండ్ ఆవరణలో ప్రయాణీకులకు ప్రజలందరికీ చల్లని నీళ్లను అందించాలనే ఉద్దేశంతో మార్చి మాసం నుండి మే ఎండాకాలం పూర్తయ్యే వరకు చలి వేంద్రమును నిర్వహిస్తామని తెలియ జేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పరకాల బస్ డిపో ఎస్ టీ ఐ.కృష్ణకుమారి, బస్టాండ్ ఇన్చార్జి సురేందర్, డిపో కంట్రోలర్ రమేష్,సి ఆర్ సి. తిరుపతి,విలేజి బస్సు ఆఫీసర్ సదానందం బస్ డ్రైవర్లు కండక్టర్లు ప్రయాణికులు పలువురు పాల్గొన్నారు.

## ప్రతి రైతు కూలీ కుటుంబానికి అండగా ఉంటాం

- **మఖాన్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్**



**చట్టం రామగుండం:**పుట్నూరు గ్రామంలో వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న తరుణంలో పాలకుర్తి గ్రామ వ్యవసాయ కూలీలతో కలిసి వరి నాటు వేస్తూ, వ్యవసాయం గురించి వారిని అడిగి తెలుసుకుంటూ , ఈ పంట కాలంలో వరి దిగుబడి అత్యధికంగా వచ్చేలా కష్టపడి వరి దిగుబడి తీసుకుని రావాలని ఆ వ్యవసాయ రైతులకు సూచనలు చేశారు.ఈ యసంగి పంట లో కూడా రైతులు పండించిన సన్నాలకు బోనస్ ఈ ప్రభుత్వం ఇవ్వనుంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలం సంబంధించిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మూడోసారిగా మొన్ననే చెక్కులను పంపిణీ జరిగింది అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆరు గ్యారంటీ లను దశల వారిగా అమలు చేయడం జరిగింది.త్వరలోనే రామగుండం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గానికి 14 వేల ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్లను అలాగే వివిధ సంక్షేమ పథకాలను అందచేస్తునట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు కోసం కానీ బిల్లుల కోసం కానీ దళారులను ఆశ్రయించవద్దని ఎవరికి కూడా నయా పైసా ఇవ్వద్దని రాజ్ ఠాకూర్ ఉన్నారని సూచించారు. లబ్ధిదారులకు పట్ల పూర్తి పారదర్శకంగా అవినీతి లేకుండా ప్రభుత్వ అధికారులను వివరిస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కల పల్లి సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, జయ్యారం మాజీ ఎంపిటిసి రమేష్, గూడూరు గ్రామ శాఖ అధ్యక్షులు తోట ప్రశాంత్ ,నాయకులు శ్రావణ్,శ్రీకాంత్ ,రాజు,అంజి,సాయి, మల్లేష్,మహిళ రైతు కూలీలు తదితరులు ఉన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నారాయణ్ రావు పటేల్



**చట్టం, భైంసా :** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నటరాజన్ మీనాక్షి అధ్యక్షణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వీడియో కాన్ఫరెన్స్ లో మంగళవారం మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ మరియు ఎస్సీ రిజర్వేషన్ దేశం లో మొదటి సారిగా మన కాంగ్రెస్ పార్టీ అమలు చేసినందుకు రేపు ముధోల్ నియోజకవర్గం లోని 7 మండలల కు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భైంసా పట్టణంలోని అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు మరియు ఎన్ ఎస్ యు ఐనాయకులుమాజీ జడ్పీటీసీ మాజీ ఎంపీపీమార్కెట్ చైర్మెన్ లు మాజీ చైర్మెన్ లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మరియు మాజీ డైరెక్టర్ లు మాజీ సర్పంచ్ లు మాజీ కౌన్సిలర్ లుమహిళా సంఘాలు మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులుబీసీ సెల్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ప్రజలు ప్రతి ఒక్కరూ రేపు ఎల్లుండి ఈ రెండు రోజులు మీ గ్రామాలలో బనసంచలతో విజయోత్సవం జరుపుకోవాలని మహేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ లో అదేశం ఇవ్వడం జరిగింది .

## చేపల వేటకు వెళ్లి జాలరి మృతి..



**చట్టం భీంగల్ ;** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలో గల ఎల్లల సిద్ధపల్లి లక్ష్మి, భర్త చిన్న గంగాధర్, బాబాపూర్ గ్రామంలో నివాసం ఉండగా ప్రమాదవశత్తు చెరువులోని చేపలు పట్టే సమయంలో వలలో చిక్కుకొని చనిపోవడం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తోపారం బోర్రన్న S/o గంగారం, వయసు (49 ) సిద్దాపల్లి గ్రామం, పెళ్ళికానందున ఒంటరిగా సిద్ధాపల్లి గ్రామం నందు నివసిస్తున్నాడు. ప్రతిరోజు చేపలు పట్టి జీవన ఉపాధి కొనసాగిస్తూ ఉండేవాడు . రోజు వారి లాగే తేదీ 18. మార్చ్ .2025 ఉదయం 11 గంటల సమయంలో పందిరి నాగేష్, తోపారం గంగాధర్ లతో కలిసి మృతుడు సిద్దపల్లీ చెరువులో చేపలు పట్టడానికి వెళ్ళినాడు. సమయం మధ్యానం 1:30 గం,, చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు చేపలు పట్టే వలలో చిక్కుకొని నీటిలో మునిగి చనిపోయినాడు. అని దరఖాస్తు ఇవ్వగా భీంగల్ స్థానిక ఎస్సై మహేష్ కేసు దర్యాప్తు చేసి పోస్టుమార్టానికి తరలించారు.

## మెప్మా ఆర్పి లకు అవగాహన...




**చట్టం భీంగల్;** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలో గల సాధన సంస్థ ఆధ్వర్యంలో భీమ్గల్ మండలం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా మెప్మా సిబ్బంది కి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎం.పి.డి.ఓ గంగుల సంతోష్ కుమార్ మాట్లాడుతూ :లింగ వివక్ష చూపవద్దని అలాగే మహిళలు దేనిలో తక్కువ కాదని,మహిళలు అనుకుంటే ఏదైనా సాధిస్తారని మహిళల గొప్పతనాన్ని వివరించాడు. సి.డి.పి.ఓ శ్రీమతి స్వర్ణలత మాట్లాడుతూ మహిళల గురించి, తన జీవితం లో ఎదుర్కొన్న సవాళ్ళ గురించి వివరించి ప్రతీ మహిళా తమ కుటుంబాలకు ఆదర్శమని,మహిళలు సమాజంలో అన్ని రంగాలలో స్థిరపడాలని కోరారు, ప్రతీ పిల్లవాడు సమాజంలో ఎలా మసులుకోవాలో నేర్పించడం తల్లుల బాధ్యత అని తెలుపుతూ, బాల్య వివాహలను చేయడం వల్ల కలిగే నష్టాలను వివరించారు.బాల్య వివాహలపై, బాల కార్మికులపై, బాలలపైన జరుగుతున్న హింసలపైన బాలల హక్కుల పైన సాధన సంస్థ కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ నిరీక్షణ తెలియజేశారు.ఏమైనా బాలల సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెం. 1098 డయల్ చేసి సహాయం పొందవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ , ఎం.పి.డి.ఓ , సీడీపీఓ ,మండల సూపెర్వైసర్ శారద, సాధన సంస్థ సి.యస్.ఎం నిరీక్షణ మెప్మా ఆర్.పి లు,మహిళలు పాల్గొన్నారు.

## తరోడా లో కొనసాగుతున్న రైతు వేదిక కార్యక్రమం



**చట్టం ,ముధోల్;** నిర్మల్ జిల్లాముధోల్ మండలం తరోడా గ్రామములోని రైదు వేధిక లో ఉపాది హామి పథకంలోని 100 రోజులు పని పూర్తి చేసుకున్నా పురుషులు మరియు స్త్రీలకు 13032025 మండి 27032025 వరకు ఉన్నాతి పథకం ద్వాణా ట్రైనింగ్ ఇస్తారు దీనికి KVK. ముధోల్ వ్యావసాయ క్షేత్రం శాస్త్రవేత్ర కార్తీక్ సార్ వానపాముల ద్వారా వర్మి కంపోస్టు తామగిరిపై శిక్షణ ఇవడం జరిగింది అంరోజులు పని చేసి. 45 మంది సభ్యులు పాల్గోన్నారు. మరియు సమక P.D. Dodo శ్రీమతి. విజయలక్ష్మి గారు, Egs మరియు IKP ద్వారా రైతులు సలహాలు సూచనలు తపకుని మంచి వ్వావసాయం పురుగు మందులు, ఎక్కువ ఏరువులు వేయకుండ సంద్రియ పద్ధతు అద్యారా పంటలు పండించాలని, చేపల చేరువులు, ఆజిల్లా పడి పశువులు, అభివృద్ధి చెందలని ట్రినింగ్ లో పాల్గోని చెప్పుడందీనికి ఎంపీడీవో శివకుమార్, డిపిఎం సాయి ప్రసాద్, ఏపిఎం గురుచర ఏపీవో శిరీషారెడ్డి, Egmen స్టాఫ్ శివ మామార్, సామ్య రమేష్, CC. పాశెట్టి, సూర్యకాంతో, NON. ఓమేష్. ఆధాడ్ ఖాన్ తదేక మామి సర్పాచ్ రలిగిడ్, కషాళ సంఘాల సభ్యులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీ చారిత్రక నిర్ణయం తీసుకుంది

- **దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది**
- **ఎక్కడ లేని విధంగా కులగణన చేపట్టాము**
- **అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్**



**చట్టం రామగుండం:** గోదావరిఖని: దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఈ మేరకు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... ఎక్కడలేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పారదర్శకంగా కుల గణన చేపట్టారని అన్నారు. ఇదే క్రమంలో ఈరోజు అన్ని పార్టీల నిర్ణయం మేరకు అసెంబ్లీలో కులగణనపై క్యాబినెట్ ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు.ఇదే క్రమంలో ఈరోజు దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రలో కులగణనపై ప్రత్యేక నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. తెలంగాణ ఈరోజు దేశానికి రోల్ మోడల్ గా ఉందన్నారు. కుల గణన విషయంలో అసెంబ్లీ తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు.ఇదే క్రమంలో దీనిని ఢిల్లీ పెద్దల అంగీకారంతో ముందుకు వెళ్లాలన్నారు.

## మేరు కార్యవర్గ నూతన కమిటీ ఎన్నిక

- **పెద్దపల్లి జిల్లా మేర సంగం జేఏసీ జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్**



**చట్టం రామగుండం:**మేరు జెఏసి కార్యవర్గ సభ్యుల వ్యవస్థాపకులు మేరు ఐక్య సంఘాల వేదిక మేరు J.A.C. మేరు జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్ష కార్యవర్గం యొక్క పాలన సమయం రెండు(2) సంవత్సరములు పూర్తి అయినది. తేదీ 23 022025 నాడు కార్యవర్గ సభ్యుల యొక్క అభిప్రాయంతో కొత్త కమిటీ ఏర్పాటకొరకు జేఏసీ కార్యవర్గ కమిటీ తేదీని ప్రకటించబోతున్నట్టు ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది. ఇట్టి విషయంపై జేఏసీ ముఖ్య నాయకులు పెద్దల యొక్క ఆలోచన సలహాలను పాటిస్తూ పలు విధములుగా చర్చలు జరిపిన అనంతరం సమిష్టి నిర్ణయంతో తేదీ 23032025 ఆదివారం రోజు సమయము 11 గంటల 30 నిమిషాలకు బి.సి. సాధికారిక భవన్ హనుమాన్ టిక్కిడి కోటి హైదరాబాద్ నందు మేర ఐక్య సంఘాల వేదిక (మేరు జాయింట్ యాక్షన్ కమిటీ) నూతన అధ్యక్ష, కార్యవర్గం ఏర్పాటు చేయబోతున్నాం కావున మేరు J.A.C. జిల్లా కన్వీనర్లు రాష్ట్ర కోకన్వీనర్లు కార్యవర్గ సభ్యులు అందరూ కూడా హాజరుకావాలని కార్యక్రమంలో పాల్గొని నూతన కమిటీకి ఎన్నుకోవడం జరుగుతుంది.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## కాంగ్రెస్ పార్టీ తోనే బీసీ లకు న్యాయం



**చట్టం ముస్తాబాద్;** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుఅధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి , ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు
ఈ సందర్భంగా బీసీ సెల్ మండల అధ్యక్షులు శీల ప్రశాంత్ మాట్లాడుతూగతంలో ఎన్నడూ లేని విధంగా ఏ ముఖ్యమంత్రి ప్రధాన మంత్రి చేయని విధంగా బీసీ లకు 42% రిజర్వేషన్ చేయడమనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని చట్ట సభల్లో ప్రవేశ పెట్టీ చట్ట బద్దత చేయడం చారిత్రాత్మకం అన్నారు_గత ప్రభుత్వం 29% శాతంగా బీసీ రిజర్వేషన్ ను అమలు చేసింది ,కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేశంలోనే మొదటి సారిగా కుల గణన చేసి బీసీ ల లెక్క తేల్చి గత ప్రభుత్వం 37% రిజర్వేషన్ ను శాసన సభలో ఆమోదించి గవర్నర్ కి పంపగా దాన్ని ఆపేసి ఇప్పుడు 42% చేయడం గర్వకారణం అన్నారు ఈ బిల్లు ద్వారా బీసీ లకు విద్య ఉద్యోగం మరియు రాజకీయ రంగాల్లో న్యాయం జరుగుతుంది అన్నారు ఈ సందర్భంగా ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి మరియు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి మరియు బిసి సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రి ఉన్న ప్రభాకర్ గౌడ్ గారికి మంత్రివర్గం కి మరియు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ముస్తాబాద్ మండల బీసీ సామాజిక వర్గం తరపున తెలియ జేస్తున్నామన్నారు _ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తలారి రాణి నర్సింలు గారు వైస్ చైర్మన్ వెలుముల రాంరెడ్డి ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు బీసీ ఎస్సీ సెల్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ NSUI నాయకులు సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## రాజకీయ పార్టీలు రాద్ధాంతం చేస్తున్నాయి..

- **బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ**



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** ఒకే దేశం ఒకే ఎన్నిక విషయంలో కాంగ్రెస్, వామపక్ష, ప్రాంతీయ పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఒకే దేశం ఒకే ఎన్నిక బీజేపీ దృక్కోణంపై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశంలో విడివిడిగా ఎన్నికల నిర్వహణతో ఆర్థికభారంతో పాటు రాజకీయ అనిశ్చితి ఏర్పడుతుందన్నారు. అందుకే ప్రధాని మోదీ దూర దృష్టితో జమిలి ఎన్నికలపై కమిటీ వేశారన్నారు. జమిలి ఎన్నికల అంశంపై బీజేపీ దృక్కోణాన్ని జాతీయ, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో కార్యశాలలు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో వర్క్ షాప్ చేపడుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, సీనియర్ నాయకులు మురళీధర్ గౌడ్, రంజిత్ మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, కార్యక్రమ కన్వీనర్ లింగరావు, నాయకులు వేణు, శ్రీనివాస్, లక్ష్మి నారాయణ, భరత్, నరేందర్, రమేష్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## స్వయం భూ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రం లో ఘనంగా స్వాతి నక్షత్ర ఉత్సవం

- **నవ కళశఅభిషేకం,సుదర్శన నరసింహ హోమం..**



**చట్టం, సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట మండలం పుల్లూరు బండ శ్రీ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్ర ఉత్సవం ఘనంగా జరిగింది. మంగళవారం ఉదయం స్వయంభూ లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. దేవాలయ వంశపారంపర్య అర్చకులు కలకుంట్ల రంగాచార్య, పొడిచేటి రామకృష్ణమాచార్యులు, పొడిచేటి శ్రీనివాసాచార్యులు, విజయ్ కుమార్ ల నేతృత్వంలో నేతృత్వంలో ఉదయం స్వామివారికి పంచామృతాలతో నవ కలశ అభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం ఉత్సవమూర్తులని దేవాలయ దేవాలయ ఆవరణలో అలంకరించి ఉంచి సుదర్శన నరసింహ హోమం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవంలో సిద్దిపేట, పుల్లూరు గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం రోజున శ్రీ పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో స్వాతి నక్షత్రం నిర్వహించడం చాలా సంవత్సరాలుగా జరుగుతున్నది. అందులో భాగంగానే దేవాలయ వంశపారంపర్య అర్చకులు ఆధ్వర్యంలో సంప్రదాయ శాస్త్రబద్ధంగా ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలి

- **ఆర్టిఐ నేత చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్**



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి ;** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన రాజీవ్ యువ వికాసం పథకాన్నిని భూపాలపల్లి జిల్లాలో అధికారులు పారదర్శకంగా అమలు చేయాలని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ జిల్లా కన్వీనర్,చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం ద్వారా అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకి ఉపాధి కల్పించాలన్నారు.నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలని,అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చే విధంగా లబ్ది దారులను ఎంపిక చేపట్టలన్నారు. మరో వైపు ఈ పథకానికి ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలంటే వృత్తి నైపుణ్యం, స్టడీ సర్టిపికెట్లుతోపాటు రేషన్ కార్డు ప్రామాణికంగా పెట్టారని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి నూతన రేషన్ కార్డు మంజూరు చేయలేదని, నేటి ప్రజాప్రభుత్వ పాలన పదిహేను నెలలు గడుస్తున్నా కనీసం గ్రామాలలో ఒక్క కుటుంబాని కి ఆహా ర భద్రతకార్డులు జారీ కాలేదన్నారు. పాలకుల మాటలు హామీలకే పరిమితం అయ్యాయని ఆరోపిం చారు. దీనితో పథకానికి ధరఖాస్తు చేసుకొనే యువత రేషన్ కార్డు లు లేకపోవడంతో పెద్ద ఎత్తున నష్ట పోయే ప్రమాదం ఉందన్నారు.నిరుద్యోగ యువత భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని దరఖాస్తు స్వీకరణలో రేషన్ కార్డు ప్రామాణికకాలాన్ని తొలగించి, మారేదైన గుర్తింపు ను జోడించాలాని ఆయన ప్రభుత్వం కు విజ్ఞప్తిచేశారు.

## మాజీ సర్పంచిని పరామర్శించిన చల్లా...



**చట్టం /పరకాల ;** హనుమకొండ జిల్లా పరకాల మండలం అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచి శాతరాసి రమాదేవి కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాడపడుతుండగా మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో మండల బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు మంథని వరకు సాగునీరు చేరేలా చర్యలు


- **జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **ఆసుపత్రి మరమ్మత్తు పనులు సకాలంలో పూర్తి చేయాలి**
- **తబితం ఆశ్రమ భవన నిర్మాణ పనులకు ప్రతిపాదనలు సమర్పించాలి**
- **బాల సదనం పిల్లలకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలి**
- **రామగుండం, పెద్దపల్లి లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్**



**చట్టం రామగుండం కమిషనరేట్:** చివరి ఆయకట్టు మంథని వరకు ఎలాంటి అవాంతరాలు లేకుండా సాగు నీరు చేరేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం, పెద్దపల్లి ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు, ప్రస్తుత ఆసుపత్రిలోని అంతర్గత మరమ్మత్తు పనులను, రామగుండం వీర్లపల్లి లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమం, తబితం ఆశ్రమం, పెద్దపల్లి మండలం అప్పన్న పేట వద్ద ఎస్సారెస్పీ కాలువ, పెద్దపల్లి పట్టణంలోని కూనారం రోడ్ సమీపంలో గల బాల సదనం భవనాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో వస్తున్న రోగులు వారికి అందుతున్న సేవల వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ఆసుపత్రి భవన నిర్మాణ పనులు, ఆస్పత్రి లోపల చేపట్టిన అంతర్గత మరమ్మత్తు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గోదావరిఖని లోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వృద్ధులకు అవసరమైన వస్తువుల కల్పనకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం రామగుండం లోని తబిత ఆశ్రమాన్ని పరిశీలించి తబిత ఆశ్రమంలో ఆగిన భవన నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి ను ఆదేశించారు.పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో ఎస్సారెస్పీ కెనాల్ వద్ద *ఎస్సారెస్పీ నుంచి విడుదలయ్యే నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, చివరి ఆయకట్టు మంథని వరకు సాగు నీరు సరఫరా లో అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని, రైతులకు అవసరమైన సాగునీటి సరఫరా లో ఎలాంటి అవాంతరాలు ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు సూచించారు.పెద్దపల్లి లోని బాలసదనం ప్రారంభించిన మూడు నెలల సమయంలోనే 18 మంది పిల్లలు చేరడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బాల సదనంలోని పిల్లలకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలని, పిల్లలు సంతోషంగా గడిపేందుకు వీలుగా అవసరమైన నిధులను ప్రత్యేకంగా మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, ఈఈ నీటి పారుదల శాఖ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబమే బలం విద్యార్థుల వికాసానికి పునాది

- **మనో వికాస శాస్త్రవేత్త , విద్యా కౌన్సిలర్ డాక్టర్ వీరేందర్**




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కుటుంబంలోని తల్లిదండ్రులు, అన్నదమ్ములు, అక్క చెల్లెళ్ల ప్రభావం విద్యార్థులపై బలంగా ఉంటుందని ప్రముఖ మనో వికాస శాస్త్రవేత్త, విద్యా కౌన్సిలర్ డాక్టర్ సి. వీరేందర్ చెప్పారు. సిద్దిపేటలో సోమవారం రాత్రి జరిగిన ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉత్తమ విద్యార్థులను తయారుచేయడానికి కుటుంబము పునాది వంటిదని చెప్పారు. కుటుంబంలోని సభ్యుల ప్రవర్తన విద్యార్థులపై ఉంటుందన్నారు .పిల్లలకు సరైన భోజనము, బట్టలు అందించడం ముఖ్యం కాదని వారు ఎదుగుతున్న తీరును పరిశీలించాలని, వారి వికాసానికి అవరోధమైన పరిస్థితులను దూరం చేయాలని చెప్పారు. వారు వికసించడానికి అనువైన పరిస్థితులను ఏర్పాటు చేయాలని సూచించారు. కుటుంబం ఎంత బలంగా ఉంటే విద్యార్థులు అంత బలంగా వికసిస్తారని చెప్పారు. విద్యార్థుల మానసిక , శారీరక వికాసానికి కుటుంబం , పాఠశాల, సమాజం తోడ్పడుతుందని తెలిపారు. ఇన్నోవేషన్ క్లబ్ ఏర్పాటు చేసుకొని అవరోధాలను అధిగమిస్తూ అద్భుత ఫలితాలు సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. అవసరమైన సాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు.విద్యార్థులు సెల్ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. లక్ష్యాన్ని బాల్యంలోనే ఏర్పరచుకొని అందుకు తగిన సాధన చేస్తే గమ్యాన్ని చేరుతారని స్పష్టం చేశారు. చదువుని చదువును ఇష్టంగా చదవాలని, కష్టపడి చదవ వద్దన్నారు. జిహెచ్ఎంసి రిటైర్డ్ ఇంజనీర్ , పాఠశాల పూర్వ విద్యార్థి కిషన్ మాట్లాడుతూ కుటుంబ ప్రోత్సాహం లేని , సరైన వసతులు లేని పరిస్థితిలో తాము ఈ పాఠశాలలో చదివి ఉన్నత స్థాయిలోకి ఎదిగినట్టు చెప్పారు. మంచి సంకల్పం, స్నేహం, ఉపాధ్యాయులు తమ అభివృద్ధికి దోహదం చేసినట్టు తెలిపారు. సిద్దిపేట టూ టౌన్ సీఐ ఉపేందర్ మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికితీయడానికి కృషి , సాధన అవసరమని చెప్పారు. చెడు స్నేహాలకు , అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఉన్నత ఉద్యోగాలు ,చదువులు కొనసాగించడానికి మంచి రికార్డు అనివార్యమన్నారు. సిద్దిపేట జిల్లా యోగ సెంటర్ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్ మాట్లాడుతూ పరిమితమైన వనరులను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యాలను ఛేదించాలని సూచించారు. విద్యార్థుల ఉన్నతికి అవసరమైన సహాయం సమాజం అందిస్తుందని చెప్పారు. ఉత్సవానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గీతాదేవి, జీ. తిరుపతిరెడ్డి , వెంకటరమణ ,శ్రీదేవి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, వజ్రమ్మ ,రామ్మోహన్ గౌడ్, జ్యోష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

## ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

- **హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**చట్టం /హనుమకొండ:** ఉపాధి హామీ పథకం పనులను నిర్దేశిత గడువు మార్చి 31నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని సీతారాంపురంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మితమవుతున్న పౌల్ట్రీ ఫార్మ్ మదర్ యూనిట్, డ్రాగన్ ఫ్రూట్ తోటను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని గురించి అధికారులను, సంబంధిత రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. దుర్గంపేట గ్రామంలో ఈజీఎస్ కింద నిర్మించిన సిసి రోడ్లను కలెక్టర్ పరిశీలించారు. స్థానికులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దామెరలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. శిక్షణ కేంద్రానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ



**చట్టం/పరకాల ;**104 పరకాల నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8ల సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని పరకాల ఆర్డీవో కె. నారాయణ నిర్వహించారు. మంగళవారం పరకాలలోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నూతన, ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్వోల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. గత ఎలక్షన్ లో పోటి చేసిన అభ్యర్థుల యొక్క వ్యయ నివేదికలకు సంబంధించిన వివరాలు తెలిపినారు ,వాటిలో ఉన్న అభ్యర్థుల ఖాతాల ప్రకారంగా అన్నింటినీ లెక్కలను తెలియచేయనైనది. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయడంతో పాటు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ ఓటర్ నమోదు అధికారి, పరకాల తోట విజయలక్ష్మి, ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ జి. సూర్య ప్రకాష్, ఎన్నికల సీనియర్ సహాయకులు ఎస్ భద్రయ్య , వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వేగంగా జరుగుతోన్న ఎల్ఆర్ఎస్ ప్రక్రియ

- **ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు దరఖాస్తుదారుల చొరవ**
- **25 శాతం రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**
- **మార్చి 31లోగా రుసుము చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**చట్టం మెదక్ :** అనధికార లే అవుట్ ప్లాట్లు, అనధికార లే అవుట్ లను క్రమబద్ధీకరించే ఉద్దేశంతో 2020 సంవత్సరంలో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31, 2025 లోగా క్రమబద్ధీకరించి రుసుము చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. జిల్లాలో లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) కోసం దరఖాస్తు చేసుకున్న వారు రుసుము చెల్లించి.. రాయితీని పొందుతూ.. ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు చొరవ చూపుతున్నారని *జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో మునిసిపల్ కార్యాలయాల్లో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా 22,000 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించడానికి సిద్ధంగా ఉన్నాయని, హౌస్ ఓనర్స్ కి మెసేజ్ ద్వారా తెలియజేయడం జరుగుతుందని దరఖాస్తుదారులకు 25 శాతం రాయితీనిస్తూ, వెంటవెంటనే భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్ లు జారీ చేయడం జరుగుతోందని వివరించారు. ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. మిగిలిన దరఖాస్తుదారులు కూడా నిర్ణీత గడువు లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి తమ ప్లాట్ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. ఎల్ఆర్ఎస్ అమలులో పలు వెసులుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొరకు మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణను ఉపయోగించుకునేలా అవగాహన కల్పించాలని, దరఖాస్తుదారులందరికి ఫోన్ కాల్ చేసి రాయితీని వినియోగించుకునేలా మునిసిపల్ సిబ్బంది ప్రోత్సహించాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల ఎంపిడిఓలు ఎల్ఆర్ఎస్ పై దరఖాస్తుదారులకు ఫోన్ కాల్ చేసి ఈ నెల 31లోపు.. 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు.సంబంధిత సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఈ సేవలను పొందవచ్చునని, మార్చి 31 లోపు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నారు. సందేహాల నివృత్తికి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయకేంద్రం నంబర్ 9154293341, .అలాగే రామాయంపేట పురపాలక సహాయ కేంద్రం నంబర్ 9963290800 లలో సంప్రదించవచ్చని తెలియజేస్తున్నారు.

## సమృద్ధిగా త్రాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు

- **రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో ఇరిగేషన్ సాగునీరు ద్వారా రైతుల వరి పంట సమృద్ధిగా ఉంది**
- **రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో త్రాగునీరు, సరఫరా,**
- **వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్**



**చట్టం మెదక్ :** మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో కలెక్టర్ విస్తృత పర్యటన చేసి తాగునీటి సరఫరా పై స్వయంగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ ఈ వేసవి లో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు,ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీటి లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి గ్రామమునకు అవసరమైన మేరా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 02 లక్షల ఎకరాలు వరి సాగు చేయడం జరిగిందని ఇరిగేషన్ ద్వారా రైతులు వేసిన వరి పంట సమృద్ధిగా సాగునీరు అందినదని జిల్లాలో ఎక్కడా కూడా సాగునీరు కొరత తో పంటలు ఎండిపోవడం జరగలేదని, తెలిపారు. మండల వ్యవసాయ అధికారుల ద్వారా రైతుల పండించిన పంటలపై ఎప్పటికప్పుడు తగిన సలహాలు చూసిన అందిస్తూ రక్షణా చర్యలు చేపడుతున్నారని చెప్పారు. సాగునీరు సరఫరా విషయంలో వరి పైరు ఏ స్థితిలో ఉంది, సాగునీటి లభ్యత ఏ మేరకు అందుబాటులో ఉంది.వరి పంట దిగుబడులు చేతికి వచ్చేందుకు ఇంకా ఎంత సమయం పడుతుంది, గతేడాది యాసంగిలో పంటల పరిస్థితి ఎలా ఉండింది, ఏ రకం ధాన్యం సాగు చేస్తున్నారు తదితర అన్న అంశాలను క్షేత్రస్థాయిలో. ప్రస్తుత వరి పంట సాగునీరు అందే పరిస్థితి వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ దేవేందర్ సంబంధిత మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పదవతరగతి విద్యార్థులకు పరీక్ష కిట్ల పంపిణీ



**చట్టం న్యూస్ లింగంపేట :** లింగంపేట్ సైరిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు దాతలు స్వచ్ఛందంగా పరీక్షా కిట్లను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు పదో తరగతికి చెందిన 24 మంది కి పరీక్షలో ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు ఈ అనంతరం పాఠశాలలోని పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ప్యాడ్, పెన్నులు,పెన్సిల్లు,ఎరేజర్,స్కేల్ తదితర పరీక్ష సామాగ్రిని లింగంపేట్ మండలం కేంద్రంలోని మేంగారం గ్రామానికి చెందిన మంగలి విట్టల్ న్యూ అరవింద్ హెయిర్ సెలూన్ మెన్స్ మెన్స్ పార్లర్ వారు విట్టల్, అరవింద్ లు ప్రిన్సిపల్ వెంకట్ రాములు ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ వెంకట్రాములు దాతలను అభినందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వెంకట రాములు, రాంగోపాలు,రామారావు, సాయిలు, చందర్ హరికృష్ణ, గాయత్రి, జబీన్ సుల్తానా మరియు స్టాఫ్ సిబ్బంది పాల్గొన్నరు

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM